
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 04, ఫిబ్రవరి 2026 16 పేజీలు




## పర్యాటకులను ఆకర్షిస్తున్న కోట కట్టడాలు

వరంగల్ సిటి ఫిబ్రవరి3 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమైన చారిత్రక సంపదగా నిలుస్తూ, పర్యాటకులను నిరంతరం ఆకర్షిస్తోన్న వరంగల్ కోటను పెద్ద సంఖ్యలో మంగళవారం పర్యాటకులు

9లో...




# ముగిసిన.. విత్ డ్రాలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం నామినేషన్‌ల విత్‌డ్రా ముగిసింది. జిల్లాలోని మహబూబాబాద్ మున్సిపాలిటిలో 230నామినేషన్‌లకు గాను ఆయా పార్టీల నుండి 75మంది అభ్యర్థులు నామినేషన్‌లను విత్ డ్రా చేసుకోవడంతో 155మంది బరిలో నిలిచారు. కేసముద్రం మున్సిపాలిటిలో 121నామినేషన్‌లకు గాను 63మంది అభ్యర్థులు విత్‌డ్రా చేసుకోగా 58మంది బరిలో నిలిచారు.

డోర్నకల్ మున్సిపాలిటిలో 102మంది నామినేషన్‌లు దాఖలు చేయగా 38మంది అభ్యర్థులు విత్ డ్రా చేసుకోవడంతో 64మంది పోటీలో నిలిచారు. తొర్రూరు మున్సిపాలిటిలో 103మంది నామినేషన్‌లు దాఖలు చేయగా 40మంది విత్ డ్రా చేసుకోవడంతో 63మంది పోటీలో నిలిచారు. మరిపెడలో 139మంది నామినేషన్‌లు దాఖలు చేయగా 76మంది అభ్యర్థులు విత్‌డ్రా చేసుకోవడంతో 63మంది బరిలో నిలిచారు.

మొత్తంగా మున్సిపల్ ఎన్నికల వేళ సీట్లు దక్కని నాయకులు రేబల్స్‌గా పోటీలో ఉండనుండడంతో అధిక వార్డులు అధికార పార్టీ కోల్పోయే అవకాశం ఉండడంతో పురపాలికలు కాంగ్రెస్ కోల్పోయే అవకాశం కనిపిస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

జిల్లా కేంద్రంలో గోరంట్ల శిఖం భూమి కబ్జా చేసిన వేసిన వెంచర్



2 లో..

# గోరంట్ల బాధితులకు న్యాయం జరిగేనా.....?

**జిల్లా కేంద్రంలో చెరువుల కబ్జా**

**కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోని గోరంట చెరువు శిఖం ఆక్రమణ**

**శిఖం ఆక్రమించి ప్లాట్స్‌చేసి అమ్ముకున్న అధికారపార్టీ నేతలు**

**మున్సిపాలిటీ ఎన్నికల బరిలో కబ్జాకోరు?**

**ప్లాట్స్‌కొని మోసపోయిన బాధితులకు ఇంకా జరగని న్యాయం**

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 3ః

జిల్లా కేంద్రంలోని చెరువులు అన్యాక్రాంతం అవుతున్నాయి. చెరువు శిఖం భూములను కబ్జా వెంచర్లుగా మలిచి సామాన్యులకు అంటగడుతున్నారు. పట్టించుకునేఊ వారే లేకపోవడంతో రెచ్చిపోతున్న అక్రమార్కులు ఒక్కొక్కటిగా చెరువులను చేరపడుతున్నారు. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే




16 లో..

# కల్తీ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

-ఆహార కల్తీపై ఉక్కుపాదం మోపాలి...

-హాస్టళ్లు, హోటళ్లపై నిరంతర తనిఖీలు చేపట్టాలి..

-ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడితే చర్యలు తప్పవు

-జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

## గోరంట్ల బాధితులను న్యాయం జరిగేనా.....?

### మొదటి పేజీ తరువాయి..

నీటి వనరులను కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని గోరంట్లకుంట శిఖం భూమిలో 1.32 ఎకరాల భూమి కబ్జా చేసిన అధికారపార్టీ మాజీ కౌన్సిలర్ ఫ్లాట్స్ చేసి అమ్ముకొని రూ.కోట్లు దండుకున్నారు. శిఖం భూమిని కొన్నమని లేటుగా తెలుసుకున్న బాధితులు తమకు న్యాయం చేయాలని మొరపెట్టుకున్న వారిని పట్టించుకున్న నాథుడే లేకుండా పోయాడు. మునిసిపాలిటీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో తమకు ఎన్నికల ముందైనా న్యాయం జరుగుతుందనే ఆశతో 22మంది బాధితులు ఆశలు పెట్టుకున్నారు.

**కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో....**

మంజూర్‌నగర్‌లోని సమీకృత కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోని గోరంట్లకుంట శిఖం భూమిని అక్రమార్కులు చేరపట్టారు.చెరువు శిఖం భూమి ఉన్న సర్వే 209లోని 22.38 ఎకరాల భూమిలో 1.32 ఎకరాల భూమిని అప్పటి అధికారపార్టీ నేతలు కబ్జాచేసినట్లు ఆరోపణలున్నాయి. కబ్జా చేసిన శిఖం భూమిలో అప్పటి కౌన్సిలర్, ఆయన అనుచరులు వెంచర్ వేసి ఆ భూమిని సామాన్యులకు అంటగట్టారు. సర్వే 209 భూమిని పక్కనే ఉన్న సర్వే నెం 213గా నాలాకన్వర్షన్ చేసి వెచ్చించారు. గజం రూ.9వేల నుండి రూ.12వేల మధ్య అమ్ముకున్నట్లు సమాచారం. ఈ వెంచర్‌కు విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ సరఫరా కూడా అందుబాటులోకి తేవడం గమనార్హం. విద్యుత్ గోరంట్ల కుంట కబ్జా వెనుక గతంలో జిల్లా కేంద్రంలో పనిచేసిన తహసిల్దార్‌గాపాత్ర ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. మాజీ కౌన్సిలర్ వద్ద అక్రమంగా భూమిని నలా చేసినందుకు రూ. కోట్లు చేతులు మారినట్లు ఆరోపణలున్నాయి.

**గోరంట్ల బాధితులను న్యాయం జరిగేనా**

గోరంట్ల చెరువు శిఖం భూమి ఉన్న సర్వే 209లోని 22.38 ఎకరాల భూమిలో 1.32 ఎకరాల భూమిని కబ్జాచేసి వెంచర్ ఏర్పాటుచేశారు. అక్రమంగా వేసిన వెంచర్‌లో రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించి లేఅవుట్‌గా తీర్చిదిద్దడం, జిల్లా కేంద్రం నడిబోడ్డున ఉండటంతో ఫ్లాట్స్ కొనుగోలు చేసేందుకు చాలా మంది మొగ్గుచూపారు. దీంతో గజంకు రూ. 9వేల నుంచి రూ. 12వేలకు మధ్య ధరతో 22 ఫ్లాట్స్ అమ్ముకున్నారు. తమ కొనుగోలు చేసిన భూమి శిఖం భూమిని కబ్జాచేసి తమకు ఫ్లాట్స్ రూపంలో అమ్మిందాని తెలిక 22 మంది సామాన్యులు మోసపోయారు. శిఖం భూమిని కబ్జాచేసి వెంచర్ వేశారని ఆరోపణలు రావడంతో నీటి పారుదల, రెవెన్యూ, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్,మునిసిపాలిటీ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి ఆక్రమణలు వాస్తవమే అని నిర్ధారించారు. కాయకష్టం చేసి పోగుచేసుకున్న సొమ్ముతో కొనుగోలు చేసిన భూమి.... శిఖం అని తెలియడంతో బాధితులకు ప్రాణం పోయినట్టు అయ్యింది. చేసేదేంలేక ఫ్లాట్స్ అమ్మినవారి చూట్టు తమ డబ్బులు తమకు ఇవ్వాలని తిరిగిన పట్టించుకున్నవారే లేకుండా పోయారు. ప్రభుత్వం మారడంతో పాటు ఎమ్మెల్యే కూడా మారడంతో ఇప్పుడున్న ఎమ్మెల్యేను సంప్రదించేందుకు వెళితే అక్కడ కబ్జాచేసిన భూమి తమకు అంటగట్టిన మాజీ కౌన్సిలరే ఉండటంతో చేసేదేంలేక చూస్తు ఉండిపోయారు. న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చిన ఇప్పటి వరకు పట్టించుకున్న పరిస్థితే లేకపోవడంతో బాధితులు బెంగపడుతున్నారు. ఏండ్లు గడుస్తున్న సమస్య మాత్రం అలాగే ఉండటంతో తమకు న్యాయం జరిగేదెప్పుడనే ఆశతో బాధితులు ఎదురుచూస్తున్నారు.

**ఎన్నికల బరిలో కబ్జాకోరు...**

గోరంట్ల శిఖం భూమిని కబ్జాచేసిన అధికారపార్టీ మాజీ కౌన్సిలర్ మళ్లీ ఎన్నికల బరిలో దిగడం జరిగింది. కబ్జాకోరు అని తెలిసిన అధికారపార్టీ పిలిచి మరి టికెట్ కట్టబెట్టింది. తన వార్డులో రిజర్వేషన్ తనకు అనుకూలంగా రాకపోవడంతో వేరే వార్డుకు మారిన సదరు కబ్జాకోరు....

చైర్మెన్ గిరి తనకే అంటూ సన్నిహితుల వద్ద చెప్పుకొని సంబరపడి పోతున్నట్లు సమాచారం. చైర్మెన్ పీఠం కోసం వార్డుమారిన సదరు కబ్జాకోరుకు ప్రజలు పట్టంకడుతారో లేక విస్మరిస్తారో చూడాలి.



## ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా పంపిణీ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాలో యూరియా పంపిణీ ఫర్టిలైజర్ యాప్ ద్వారా విజయవంతంగా జరు గుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జనవరి, 29వ తేదీ నుండి యూరియా పంపిణీ యాప్ ద్వారా జరుగుతుందని, ఈ వారం రోజుల్లో 25252 మంది రైతులు 108721 యూరియా సంచులను యాప్ ద్వారా బుక్ చేసుకున్నారని, 87350 సంచులను కొనుగోలు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు.రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి యొక్క పంట రకమును బట్టి, వారికున్న విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ వద్ద అయినా, ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చని అన్నారు. ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుందని, మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని వారు, కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉందని కలెక్టర్ తెలిపారు. కౌలుదారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారో వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బుక్ చేసుకోవచ్చని, అయితే ఆ పట్టాదారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుందని అన్నారు. ఈ యాప్ ను రైతులకు అలవాటు చేయటానికి, అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర వ్యవసాయ శాఖ ద్వారా ఒక వ్యక్తి ని నియమించడం జరుగుతుందని లేదా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి రైతులకు సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. రైతులందరూ ఈ యాప్ ను వినియోగించుకొని యూరియాను కొనుగోలు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

డీలర్లు, సహకార సంఘాల వారు యాప్ లో మాత్రమే యూరియా అమ్మకాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైతులు తమ యొక్క ఆండ్రాయిడ్ ఫోన్లో యాప్ ను ప్లే స్టోర్లో సులభంగా డౌన్లోడ్ చేసుకోవచ్చని, తద్వారా రైతులు ఏ విధమైన ఆందోళన, శ్రమ లేకుండా తమ విలువైన సమయాన్ని ఆదా చేసుకొని యూరియా కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. యాప్ అందుబాటులోకి రావడం ద్వారా జిల్లాలో ఏ ప్రాంతంలో ఎంత యూరియా అందుబాటులో ఉందనే సమాచారం రైతులందరికీ తెలియటం వల్ల రైతులు తమ ఇంటి వద్ద నుండే యూరియా ను బుక్ చేసుకొని 24 గంటల్లో కొనుగోలు చేస్తున్నారన్నారు. యాప్ తో క్యూ లైన్ లలో నిలబడే అవసరం లేదని, సమయం ఆదా అవుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తీర్థాల జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహాశివరాత్రి తీర్థాల జాతర నిర్వహణ**

**పారిశుద్ధ్య నిర్వహణను ప్రాధాన్యతగా తీసుకోవాలి**

**భక్తుల కోసం అవసరమైన మేర సహాయక కేంద్రాలు ఏర్పాటు**

**మహాశివరాత్రి సందర్భంగా తీర్థాలలో నిర్వహించు జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, ఫిబ్రవరి 03, ప్రభాత వార్త :

ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహణకు విస్తృతంగా ఏర్పాటు చేయాలని, ప్రణాళిక ప్రకారం నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మంగళవారం తీర్థాల మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. ఫిబ్రవరి 14 నుంచి ఫిబ్రవరి 18 వరకు 5 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా తీర్థాలలో నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధ మయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మహాశివరాత్రి సందర్భంగా దాదాపు నాలుగు లక్షల మంది భక్తులు ఖమ్మం



రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో ఉన్న సంగమేశ్వర స్వామి దేవాలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకునే అవకాశం ఉందని, గతం కంటే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర పారిశుధ్య కార్మికులను నియమించి ఆలయ ప్రాంగణం, జాతర పరిసరాలను నిరంతరాయంగా శుభ్రం చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ ఉండాలని, మండల పంచాయతీ అధికారి పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షి ంచాలని కలెక్టర్ అన్నారు. తగినంత బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలన్నారు. జాతర సమయంలో, జాతర తర్వాత పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అన్నారు.జాతర సందర్భంగా ఉన్న 30 టాయిలెట్స్ బ్లాకులను రన్నింగ్ వాటర్ తో సహ అందుబాటులో ఉంచాలని, నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. తీర్థాల దేవాలయం వద్ద ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు.భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా అవసరమైన మేర బస్సుల సంఖ్య పెంచాలని, రద్దీగా ఉండే రూట్లలో అదనంగా బస్సులు నడపాలన్నారు. దేవస్థానం వద్ద క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, స్నాన ఘట్టాల వద్ద రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా భక్తులకు త్రాగునీటి వసతి కల్పించాలని కలెక్టర్ సూచించారు. జాతర సందర్భంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో 4 ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి వైద్య శిబిరంలో వైద్యాధికారులు పారామెడికల్ సిబ్బందిని సరిపోను ఓఆర్ఎస్, అత్యవసర మందులతో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. రెండు 108 వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఫైర్ ఇంజన్ కావాల్సిన పరికరాలు, సిబ్బందితో జాతరలో అందుబాటులో ఉంచాలన్నారు.పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేదుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది సహాయ సహకారంతో విధులు నిర్వహించాలని, భక్తులకు ఇబ్బందులు కలకుండా అవసరమైన మేర సైన్ బోర్డులు, ఎంట్రీ, ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. అన్ని శాఖల అధికారులతో కంట్రోల్ రూం ఏర్పాటుచేయాలని, తప్పిపోయిన, భక్తులకు సూచనలకు మంచి పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటుచేయాలని అన్నారు. మహాశివరాత్రి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జాతరలో వసతుల కల్పనకు కలెక్టరేట్ నుండి 10 లక్షల రూపాయల చెక్కును ఆలయ ఏవో కు కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, తీర్థాల ఆలయ ఏవో కె. వేణుగోపాల్, విద్యుత్ డి ఇ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్బరి సాగుతో మరింత ఆదాయం

**2 ఎకరాల లో 5 నుండి 7 లక్షల వరకు నికర ఆదాయం**

**గ్రామీణ రైతులకు పట్టు పరిశ్రమ ఒక కుటీర పరిశ్రమ**

**జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జంగ కిషోర్**


కొత్తగూడెం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉండే సన్న, చిన్న కారు, మధ్యతరగతి, పేద రైతులకు మల్బరీ సాగు ఎంతో లాభదాయకం అని, 2 ఎకరాల మల్బరీ సాగుతో 5 లక్షల నుండి 7 లక్షల వరకు నికర ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జంగ కిషోర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఈ పరిశ్రమలో 60 శాతం కంటే ఎక్కువ స్త్రీ భాగస్వామ్యం కలిగి కుటుంబ సభ్యులందరికీ మంచి ఉపాధిని కలిగిస్తుందని, ఈ పరిశ్రమ ద్వారా నిరుపేద రైతులకు మరియు యువతకు ఆదాయ బారోస కల్పిస్తూ తక్కువ పెట్టుబడితో ఆవర్తక ఆదాయం కల్పిస్తుందన్నారు. ఒక ఎకరం మల్బరీ తోట ద్వారా సంవత్సరం పొడుగునా ఉపాధి లభిస్తుందని, మల్బరీ బహువార్షిక పంట, తక్కువ నీటి వసతితో ఎక్కువ లాభం అందించగల పరిశ్రమ అన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ ఘనవిజయం ఖాయం

**- కాంగ్రెస్ అభ్యర్థుల బీ-ఫారాలు సమర్పణ**
**- డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ ధీమా వ్యక్తంచేశారు. మంగళవారం జనగామ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీకి చెందిన అభ్యర్థుల బీ-ఫారాలను ఎన్నికల సంబంధిత అధికారులకు అధికారికంగా




సమర్పించారు. ఈసందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణనాయక్, పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం డీసీసీ అధ్యక్షురాలు మాట్లాడుతూ జనగామ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపట్ల ప్రజల్లో విశేషమైన ఆదరణ ఉందని, అదే విజయానికి కారణమవుతుందని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు ప్రజలకు చేరువగా ఉంటూ, పట్టణ అభివృద్ధి, మౌళిక వసతుల మెరుగుదల, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి ప్రాధాన్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారని నాయకులు పేర్కొన్నారు. జనగామ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ఇస్తారని, మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అని నాయకులు ధీమా వ్యక్తంచేశారు.

# జనగామ జిల్లాలో పెద్దపులి సంచారం..!

**- అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు**
**- పులిని పట్టుకునేందుకు బోనుల ఏర్పాటు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామం మీదుగా పెద్దపులి జనగామ జిల్లాలోకి ప్రవేశించినట్లు సమాచారం. దీంతో అటవీశాఖ, పోలీసుశాఖ అధికారులను అప్రమత్తం చేసింది. వన్యప్రాణుల కదలికలపట్ల అప్రమత్తంగా ఉండాలని, అటవీశాఖ అధికారులు ప్రస్తుతం పులి పాదముద్రలను సేకరించి దాని కదలికలను గమనిస్తున్నట్లు సమాచారం. ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామానికి దగ్గరలోని వ్యవసాయ దడిగోని బావివద్దకు పెద్దపులి ఉదయం సంచరించినట్లు తెలిసింది. ఈసందర్భంగా డీఎఫ్ఒ కొండల్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పులికోసం రెండుబోనులు ఏర్పాటుచేశామని, యాదాద్రి భువనగిరి జిల్లాల సరిహద్దు వద్ద





ఒకటి, జనగామ జిల్లా సిద్దెంకి వద్ద మరొకటి బోను ఏర్పాటు చేశామని తెలిపారు. పులి లేదా చిరుతపులి సంచారం ఉన్నప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యవసరమని, అడవి లేదా పొలాల వద్ద ఎవరూకూడా ఒంటరిగా వెళ్లకూడదని, గుంపులుగా వెళ్లాలని, పులి ఎదురైతే పరిగెత్తకుండా కళ్లలోకి చూస్తూ వెనక్కి నడవాలని, చప్పుడుచేయడం, తలపై ముసుగు ధరించడం, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలను ఒంటరిగా బయటకు పంపించకూడదని, సాయంత్రం వేళల్లో బయట తిరగకుండా జాగ్రత్తపడాలన్నారు. పులి అడుగుజాడలు లేదా ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు.

# కచ్చిరు సామేలు అనారోగ్యంతో మృతి

నల్లబెల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : నల్లబెల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సుమారు 50 సంవత్సరాల పాటు స్వీపర్గా (తాత్కాలిక) కచ్చిరు సామేలుగా పేరు తెచ్చుకున్న నాగెల్లి సామెల్ (75) అనారోగ్యంతో మృతి చెందాడు. మండల విధానం ఏర్పడక ముందు నుండి నల్లబెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రస్తుత దుగ్గొండి, నల్లబెల్లి, ఆత్మకూర్, సంగెం, గీసుకొండ, మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు ఏ సమస్య వచ్చిన నల్లబెల్లి పోలీస్ స్టేషన్ (కచ్చిరు) పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిందే అని ఈ గ్రామాల ప్రజల నానుడి ఈ నేపథ్యంలో అప్పటి పోలీస్ పటేల్ పేరుతో ఉన్న అధికారులు ఎలాంటి కేసుల విచారణ చేపట్టాలన్న కచ్చిరు సామేలు సైకిల్ పై వెళ్లాల్సిందేనని నాటి అధికారులు పేర్కొనే వాళ్ళు ఇన్ని గ్రామాలకు కచ్చిరు సామేలుగా సుపరిచితుడైన సామేలు గత మూడు సంవత్సరాల నుండి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. అయినప్పటికీ ప్రభుత్వం నుండి సంబంధిత పోలీస్ శాఖ నుండి ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు వస్తుందేమో అని ఆశతో ఎదురు చూశాడు. అప్పటి నుండి కొన్నాళ్లు తన భార్య పోలీస్ స్టేషన్లో తాత్కాలిక స్వీపర్గా విధులు నిర్వహించగా ప్రస్తుతం సామేలు చిన్న కుమారుడు తాత్కాలిక స్వీపర్గా విధులు నిర్వర్తిస్తున్నాడు. సామేలు మృతి పట్ల మండల కేంద్రంలోని ప్రముఖులు కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం ఆయన



కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతునికి భార్య సరోజన నలుగురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత పోలీస్ శాఖ ఉన్నతాధికారులు గుర్తించి కట్ కీర సామేలు కుటుంబంలోని ఒకరికి పోలీస్ శాఖలో ఏదైనా చిన్నపాటి కొలువు ఇప్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అత్యధిక స్థానాలు గెలిచి సత్తాచాటాలి

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : రానున్న మునిసిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకుని సత్తా చాటాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పార్టీ అభ్యర్థులు, ఇంచార్జీలు, ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు అవిశ్రాంతంగా కృషి చేసి అత్యధిక సంఖ్యలో సీట్లు సాధించి,



మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ప్రతీ 50 ఓట్లకు ఒక ఇంచార్జీ ఉండాలని అభ్యర్థులకు సూచించారు.

## నేరాలు-దారుణాలు

### గుర్తుతెలియని జంతువుదాడిలో వ్యక్తికి తీవ్రగాయాలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త : గుర్తుతెలియని జంతువు దాడిలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన బచ్చన్నపేట మండలం కొడ్వటూరు గ్రామంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... బచ్చన్నపేట మండలం కొడ్వటూరు గ్రామానికి చెందిన మినలాపురం సిద్దయ్య రోజువారిలా ఉదయం తన సొంత పనుల మీద వ్యవసాయ



బావివద్దకు వెళ్లుతుండగా గుర్తుతెలియని జంతువు ఆకస్మాత్తుగా దాడిచేయడంతో తీవ్రంగా గాయపడి పడిపోయాడు. కాగా, కుటుంబ సభ్యులు సిద్దయ్య సైకిల్‌పై నుంచి పడి గాయపడినట్లుగా భావించి వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సిద్దయ్యపై గాయాలు పరిశీలించిన వైద్యులు అవి పడిపోవడంతో తగిలిన దెబ్బలు కాదని ఏదో అటవీ జంతువు దాడిచేయడంతో కలిగిన గాయాలుగా వారు ధ్రువీకరించినట్లు తెలిపారు.

### తమ వారసత్వ భూమికి పట్టా ఇప్పించాలని రైతువినతి

బచ్చన్నపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :



తమకు వారసత్వంగా వస్తున్న భూమికి పట్టా ఇప్పించాలని కోరుతూ రైతు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందచేశారు. బచ్చన్నపేట మండలం పోచన్నపేట రెవెన్యూ పరిధిలోని నక్కవాని గూడెంకు చెందిన రైతు ఈదులకంటి పాపిరెడ్డి తన సొంత వ్యవసాయ భూమిని తాతాల నాటినుంచి వారసత్వంగా వస్తున్న భూమిలో నాటినుంచి నేటి వరకు కూడా కాస్తులో ఉంటూ సేద్యం చేస్తున్నామని, ఇందుకుగాను అధికారులు విచారణ జరిపి తమ వారసత్వ భూమికి పట్టా ఇప్పించి న్యాయం చేయాలని రైతు పాపిరెడ్డి కోరారు.

### ఘనంగా రేణుక ఎల్లమ్మతల్లికి వార్షిక బోనాలు



చిల్పూర్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త : చిల్పూరు మండలంలోని చిన్నపెండ్యాలలోని రేణుక ఎల్లమ్మకు మంగళవారం గ్రామ గౌడసంఘం సభ్యులు వార్షిక బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ గౌడసంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎల్లమ్మకు బోనాలు సమర్పించారు. గ్రామ గౌడసంఘం వార్షిక రేణుక ఎల్లమ్మ బోనాలు ప్రతీసంవత్సరం ఫిబ్రవరి మాసంలో ఎల్లమ్మకు బోనాలు సమార్పించడం జరుగుతుందన్నది వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం రేణుక ఎల్లమ్మ పట్నాలలో ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమార్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మ, ఉపసర్పంచ్ తాళ్లపెల్లి సంతోష్, ఆలయ పూజారి ఎల్లంభట్ల కరుణాకర్ శర్మ, సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు, గౌడసంఘం ఉపాధ్యక్షుడు పూజారి రాజ్యాహన్స్, కార్యదర్శి తాళ్లపెల్లి రామానారాయణగౌడ్, కోశాధికారి తాళ్లవెల్లి క్రాంతికుమార్ గౌడ్, కార్యవర్గ సభ్యులు తాళ్లపెల్లి మొగిలి గౌడ్, గట్టు రవిగౌడ్, తాళ్లపెల్లి రామ్‌చరణ్ గౌడ్, మాచర్ల లక్ష్మీనారాయణగౌడ్, తాళ్లపెల్లి రాజుగౌడ్, కానిస్టేబుల్స్ ఆర్ వీరన్న, నరోత్తం తదితరులు పాల్గొన్నారు.




# ‘జ్ఞానధార’లో కాటారం గురుకుల విద్యార్థుల ప్రతిభ..!

-అక్షర సేద్యంలో అదరగొట్టిన సందీప్, శివకృష్ణ

-విద్యార్థుల వ్యాసాలకు రాష్ట్ర స్థాయి గుర్తింపు..

-అభినందించిన ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి

కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల/కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటారు. తెలంగాణ రైసింగ్ 2047లో భాగంగా ఉమ్మడి తెలంగాణ గిరిజన గురుకులాలు మరియు ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలు సంయుక్తంగా ప్రచురిస్తున్న “జ్ఞానధార” త్రైమాసిక పత్రికలో ఇక్కడి విద్యార్థుల వ్యాసాలకు చోటు దక్కింది. 9వ తరగతి చదువుతున్న సిరిశెట్టి సందీప్, 10వ తరగతి చదువుతున్న జాడి శివకృష్ణ రాసిన వ్యాసాలు ఈ సంచికలో ప్రచురితమయ్యాయి. సందీప్ ‘రిజర్వేషన్ల పాత్ర’ గురించి, శివకృష్ణ ‘స్నేహబంధం గొప్పతనం’ గురించి లోతైన విశ్లేషణతో, చక్కని భాషా నైపుణ్యంతో వివరించారు. రాష్ట్ర స్థాయి పత్రికలో స్థానిక విద్యార్థుల ప్రతిభకు గుర్తింపు లభించడంపై



కళాశాల వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి మాట్లాడుతూ.. చదువుతో పాటు సృజనాత్మ కతను అలవర్చుకున్నప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని కొనియాడారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవితో పాటు వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాములు, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, అధ్యాపక బృందం, పీడీ, పీఈటీ మరియు బోధనేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరా..!?

-తెలంగాణ ఆదివాసీ గురించి జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

మహముత్తారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



కాటారం మండలం చింతకాని క్రాస్ నుండి మేడారం జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వేసినటువంటి రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. రాజేందర్ మాట్లాడుతూ..రోడ్డు నిర్మాణం అనంతరం రోడ్డు కిరువైపులా మట్టి (షోల్డర్)పనులు పూర్తిగా చేయలేదని, రోడ్డు ఎత్తుగా ఉండడం, ప్రక్క భాగాలు లోతుగా గుంతలతో ఉండడం వల్ల మేడారం జాతరకు వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీ కేశవపూర్–పెగడపల్లి మధ్య రోడ్ దిగి ఎక్కుతున్న క్రమంలో అదుపుతప్పి బోల్తాపడగా ఇద్దరు తల్లి కూతుర్లు అక్కడికక్కడే మరణించారని ఆరోపించారు. ఆ ఘటన మరువక ముందే సోమవారం యామన్‌పల్లి–నిమ్మగూడెం మధ్యలో ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడడం జరిగిందన్నారు. ఇలా తరచుగా కాంట్రాక్టర్ నిరక్ష ్యంల్లి వల్ల ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయించడంలో తీవ్రమైన నిరక్ష ్యంల్లి కనపడుతున్నారు. ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా అని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలతో చలగాట మడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే రోడ్డుకిరువైపుల మట్టిపోయించి ప్రయాణికులకు ప్రమాదం జరగకుండా చూడాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మహిళలకు సముచిత గౌరవం

-సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొండగొర్ల బాపు

-మహముత్తారంలో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

మహముత్తారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

మహాముత్తారం మండలకేంద్రంలో మంగళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఆడబిడ్డల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, మంత్రి శ్రీధర్ బాబు కృషితో నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. పేద మహిళల ముఖాల్లో చిరునవ్వు చూడటమే ఇందిరమ్మ రాజ్యం లక్ష ్యమని వారు తెలిపారు. 1 వ వార్డు సభ్యురాలు నాగిడి మాంతక్క, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, విద్యా కమిటీ చైర్మన్ శైలజ, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ట్రైబల్ వేల్ఫేర్ విద్యార్థుల ఎంపిక

-అభినందించిన ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి

కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



హన్మకొండలో ఈ నెల 2న నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ వాలీబాల్ సెలక్షన్ ట్రయల్స్‌లో కాటారం ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం క్రీడాకారులు అద్భుత ప్రతిభను కనబరిచారు. ఈ ఎంపికల్లో ప్రతిభ చాటిన ఎస్. చరణ్, ఆర్.రోహిత్, మరియు ఎస్. రాంతేజ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు త్వరలో నిజామాబాద్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈసందర్భంగా గ్రామీణ ప్రాంత క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడం అభినందనీయమని కొనియాడారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ డి.బలరాం, పీడీ కుడిమేత మహేందర్, పీఈటీ మంతెన శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## నేడు మండల స్థాయి ‘సీఎం కప్’ క్రీడా పోటీలు

మహముత్తారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

మహామతారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు అనగా 4 ఫిబ్రవరి 2026 రోజున సీఎం కబ్ క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు మండల స్థాయి సీఎం కప్ క్రీడా కమిటీ చైర్మన్, మండల అభివృద్ధి అధికారి నిశాంత్, కమిటీ కన్వీనర్, మండల విద్యాధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలలో యువతీ, యువకుల క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇప్పటికే మండలంలోని ఆయా క్లస్టర్‌లలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచినటువంటి వారిని, అలాగే రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి క్రీడాకారుల యువతీ, యువకుల క్రీడా పోటీలు స్థానిక పాఠశాల ఆవరణలో జరుగుతాయని తెలిపారు. ఇట్టి క్రీడా పోటీల్లో యువతీ, యువకులందరూ కూడా సకాలంలో పాల్గొని తమ తమ క్రీడా నైపుణ్యాలను వెలికి తీసి సమాజానికి అందజేసే ప్రయత్నం చేయాలని సమన్వయ కమిటీ సమావేశం తీర్మానించిందని తెలిపారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు, మహముత్తారం సర్పంచ్ కొండగొర్ల బాపు, తహసిల్దార్ దండు శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి నిశాంత్, మండల విద్యాధికారి రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.సురేందర్, ఫిజికల్ డైరెక్టర్ కె.జ్యోతి, వివిధ పాఠశాల నుండి ఫిజికల్ డైరెక్టర్‌లు, పిఈటిలు, పాఠశాల ఉపాధ్యాయులు లావుడ్యా ప్రకాష్, హాట్కర్ దేవ్ సింగ్, జాటోత్ రామ్ సింగ్, భూక్య మంజుల, రఘుపతి రెడ్డి, జయ, మధుకర్ రావులు పాల్గొన్నారు.

## విద్యార్థులను జాతీయ స్థాయి పరీక్షలకు సిద్ధం చేయాలి

-కాటారం మండల విద్యాధికారిణీ శ్రీదేవి

కాటారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని మండల విద్యాశాఖాధికారిణీ శ్రీదేవి పిలుపునిచ్చారు. మంగళవారం కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమెర్సీ) అంశంపై స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిణీ మాట్లాడుతూ..త్వరలో 3వ తరగతి విద్యార్థులకు జాతీయ స్థాయిలో ఎఫ్ఎల్ఎస్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ స్టడీ) పరీక్ష జరగనుందని గుర్తుచేశారు. ఇందుకోసం ఇప్పటికే ప్రాథమికంగా ‘మాక్ టెస్ట్–1’ నిర్వహించినట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా మాక్ టెస్టులు పూర్తి చేయని పక్షంలో, తక్షణమే వాటిని నిర్వహించి విద్యార్థులను పరీక్షకు సమాయత్తం చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో నిర్వహించిన పరీక్షల నివేదికలను ఎప్పటికప్పుడు ఎంఆర్సీ కార్యాలయానికి సకాలంలో అందజేయాలన్నారు. విద్యా ప్రమాణాల పెంపుతో పాటు పాఠశాల నిర్వహణను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా కొనసాగించాలన్నారు. ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను సాధించే దిశగా ఉపాధ్యాయులకు ఆర్పీలు (రిసోర్స్ ఫర్సన్స్) పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ హెచ్ఎం సోమలింగం, రిసోర్స్ పర్సన్‌లు నరివెద్ది సత్యం, పరమేశ్వర్, తిరుపతి, డిఆర్‌పి రఘునందన్ పాల్గొన్నారు. అలాగే వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దేవునాయక్, రమేష్, శారధ, మండలంలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జంతర్ మంతర్ పార్లమెంట్ మార్చ్‌కు డీటీఎఫ్‌లో అశోక్, తిరుపతికి పిలుపు

మహముత్తారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ (ఏఐజాక్టో) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ విద్యాలయంగా సమస్యలు పరిష్కరించాలని ఫిబ్రవరి 5న ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అశోక్, ఏ.తిరుపతిలు కోరారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ..సీనియర్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు నివ్వాలని, ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ఎంఎల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వాడుకోవద్దని, ఎనిమిదో సెంట్రల్ పే కమిషన్‌ను సకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ మార్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# క్రీడలలో గెలుపు ఓటములు సహజం

నల్లబెల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

క్రీడలలో గెలుపు ఓటములు సహజమని రెండిటిని సమానంగా చూసినప్పుడే అసలైన క్రీడాకారులుగా గుర్తింపు లభిస్తుందని నల్లబెల్లి తాసిల్దార్ ముప్పు కృష్ణ సూచించారు. మండలంలోని రుద్రగూడెం కాకతీయ బ్రిలియంట్ స్టార్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలు పాఠశాల డైరెక్టర్ పొనుగోటి. రామారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ ఈ క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తాసిల్దార్ మాట్లాడుతూ. ప్రభుత్వ ఆదేశానుసారము విద్యార్థులకు సీఎం కప్ మండల స్థాయి ఆటల పోటీల నిర్వహణ జరుగుతుందని ఈ క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. గెలుపు ఓటములు సమానంగా పరిగణలోకి తీసుకొని ప్రతి క్రీడాకారుడు లక్ష్యసాధన వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు మండల విద్యాధికారి అనురా క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు పడడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడతాయని మండల విద్యాధికారి అనురాధ పేర్కొన్నారు మండల స్థాయి క్రీడా పోటీలలో రాణించిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో అవకాశం లభిస్తుందని అదేవిధంగా జిల్లాస్థాయిలో రాణించిన విద్యార్థులకు



రాష్ట్రస్థాయి అదేవిధంగా జాతీయస్థాయి లో ఆడే అవకాశం లభిస్తుందని ఆమె తెలిపారు. అనంతరం తాసిల్దార్ తో పాటు మండల విద్యాధికారి క్రీడోత్సవాలను ప్రారంభించి విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి. పాఠశాల ప్రిన్సిపాల్ రణధీర్ రెడ్డి, పీఈటీలు రవీందర్. దేవిలాల్. పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీ. సుధాకర్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీరు లీకేజీ బురద మయంగా ప్రధాన రహదారి

నల్లబెల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరును అందించేందుకు మిషన్ భగీరథ పేరుతో శుద్ధ జనాలను అందించే కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు మంచినీటిని అందిస్తుంది. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ నిర్లక్ష్యం ఆపై పర్యవేక్షణ కరువు కావడంతో పలుచోట్ల మిషన్ భగీరథ నీరు లీకేజీ అవుతూ రహదారులు బురదమయంగా మారుతున్నాయి. ఈ సంఘటన నల్లబెల్లి మండలం నాగరాజు పల్లె శివారు కొండాపూర్ కు వెళ్లే ప్రధాన రహదారి తోపాటు పంతులుపల్లెకు వెళ్లే కాలినడక దారి క్రాస్ వద్ద చోటుచేసుకుంది. గత కొంతకాలంగా మిషన్



భగీరథ సంప్ హౌస్ సమీపాన ఉన్నప్పటికీ సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యమా లేక పట్టింపు ఎందుకులే అనే చందాగా పర్యవేక్షణ కరువై ప్రభుత్వ సంకల్పానికి తూట్లు పొడిచేలా ఉందని సమీప గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. మరోపక్క ఈ పైపు లీకేజీ కావడంతో మిషన్ భగీరథ నీరంతా వృధాగా పోవడంతో పాటు ప్రధాన రహదారిగా ఉన్నటువంటి ఈ రహదారి బ్రాడ్‌బ్యాండ్ మారి నడవడానికి సైతం వీరు లేకుండా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు సమాచారం అందించిన పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి సకాలంలో ఈ సమస్యను పరిష్కరించి బురదమయంగా మారిన ప్రధాన రహదారిని పక్కా రహదారిగా నిర్మించడంతోపాటు లీకేజీ అవుతున్న మిషన్ భగీరథ పైపును తక్షణమే మరమ్మతు చేసి స్వచ్ఛమైన నీటిని అందించే విధంగా చూడాలని సంబంధిత శాఖల అధికారులను స్థానికులు కోరుతున్నారు.

# మేడిపల్లి చెట్టు..విరకాసిన ( అంజీర )మేడి పండ్లు

నల్లబెల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

మేడిపండు చూడు మేలిమై యుండును పొట్ట విప్పి చూడ పురుగులుండు అనే వేమన పద్యం తరచు పెద్దల నుండి వింటుంటాం. ఈ మేడిపండు (అంజీర) ఆరోగ్యానికి ఎంత అవసరమో ఈ మధ్యకాలంలో ఆరోగ్య నిపుణులు వైద్యులు మనకు అన్ని రకాలుగా అవగాహన కల్పిస్తున్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్నటువంటి మేడి చెట్టు ఇటీవల కాలంలో విరగాసింది. ఈ మేడి( అంజీర) పండ్లు తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే వారికి కనువిందు చేస్తున్నాయి. ఈ మధ్యకాలంలో (వానరం) కోతులకు మహా ఆహారంగా ఉపయోగపడుతున్నాయి. మేడి (అంజీర) చెట్టును గమనించిన ఆరోగ్య విశ్లేషకులు



వైద్యులు పంట పొలాల గట్ల మీద బంజరు భూములలో అటవీ ప్రాంతంలో మేడి పండ్ల (అంజీర )తోటలు పెంచుకున్నట్లయితే ఆర్థిక స్వాలంబనవైపు వెళ్ళవచ్చు అంటున్నారు. మేడిపండు విటమిన్ డి తోపాటు సి ఫైబర్ లాంటి పోషకాలను అందిస్తూ మానవ ఆరోగ్యానికి ఉపయోగించే ఫలంగా వైద్యులు పేర్కొంటున్నారు. రక్తహీనత నివారణ. కిడ్నీ వ్యాధులు, రక్తపోటు, గుండెపోటు, ముఖ్యంగా మలబద్ధక సమస్యలను నివారించడానికి ఈ మేడిపండు చక్కగా ఉపయోగపడుతుంది అంటున్నారు. తప్పనిసరి రోజుకు 2 నుండి 3 మేడి పండ్లు తిన్నట్లయితే గ్యాస్ ట్రబుల్, అధిక బరువును, పూర్తిగా తగ్గించవచ్చు అని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు, ఏది ఏమైనాప్పటికీ నల్లబెల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్నటువంటి మేడి( అంజీర) పండ్ల చెట్టు చూపరులకు కనువిందు కలిగిస్తుంది.

# బాలికలను ప్రోత్సహిస్తే ఉజ్వల భవిష్యత్

**-అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**

**-కస్తూర్బా గురుకులంలో బాలికల దినోత్సవ వేడుకలు**

చెన్నారావుపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

ఆడ పిల్ల కదా అని ఎప్పుడు చులకనగా చూడవద్దని వారికి విద్య, క్రీడా, ఉపాధి వంటి రంగాల్లో ప్రోత్సహిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో చెన్నారావుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధికారిణి బి. రాజమణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నేటికి సమాజంలో బాలికల పట్ల వివక్షత జరుగుతుందన్నారు. దీనిని మనమంతా పూర్తిగా ఖండించాలన్నారు. బాల్యం నుండే బాలికలకు అండగా నిలువాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కాకుండా ఎన్నో స్వచ్ఛంద సంస్థలు బాలికలకు అండగా ఉంటున్నాయన్నారు. వారి కోసం చేపడుతున్న పథకాలను స్ఫూర్తి స్థాయిలో వినియోగించుకోవాలనానరు. అలాగే మగవారితో సమానంగా మహిళలు ముందుకు వెళ్లే రోజులు వచ్చాయన్నారు. ప్రతి రంగంలో వారి యొక్క ప్రతిభను వెలకట్టలేమన్నారు. వంటింటికే మహిళలు పరిమితం అయ్యే రోజులు లేవన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం ఎంతో ఉందన్నారు. అలాగే తమవంతు బాధ్యతగా ప్రతి ఒక్కరు బాలికల విద్యా వికాసానికి తోడ్పాటును అందివ్వాలన్నారు. అనంతరం బాలికలకు పరీక్షా



ఫ్యాడ్‌లను అందించారు. కాగా కస్తూర్బా గురుకులం నిర్వాహణ, విద్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయుల బాధ్యత ఎంతో ఆదర్శంగా ఉందని పాల్గొన్న జిల్లా స్థాయి అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. సాంబశివరావు, డీఈవో రంగయ్య, జడ్పిసీఈవో వెంకటరామ్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ డా. బాలకృష్ణ, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, సీడీపీవో మధురిమ, తహసీల్దార్ అబీద్‌అలీ, ఎంఈవో సరళ, ఎంపిడివో వెంకటసాయిశివానంద్‌లతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని ఏఐటియుసి (సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్) అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను కార్మికులకు ఎంతో ఆటంకంగా ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేయడం అమానుషమన్నారు. ప్రధాని నరేంద్రమోడి చేపట్టిన కార్మిక వ్యతిరేక చట్టాలను పూర్తిగా రద్దు చేయాలన్నారు. అనంతరం చెన్నారావుపేట మార్కెట్ గోదాము వద్ద సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు ఎదురబోయిన సాంబయ్య, ఏ. రాజు, పిట్టల సుధాకర్, రాజ్‌కుమార్, కార్తీక్, మల్లయ్య, సాయి, మోహన్, కుమారస్వామి, గణేష్, నాగరాజు, వీరు, వెంకన్న పాల్గొన్నారు.

# ధర్మారావుపేటను హరిత గ్రామంగా తీర్చిదిద్దాలి

ఖానాపురం, ఫిబ్రవరి, 3, ప్రభాతవార్త



ధర్మారావుపేట గ్రామాన్ని హరితగ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న అన్నారు. మంగళవారం గ్రామంలో నూతనంగా నర్సరీనీ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటిలో మొక్కలను పెంచుకోవాలని కోరారు. ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేస్తామని గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కొన్కటి రాజు, కార్యదర్శి ఎన్. అనిత, ఎఫ్ఏఎస్ కుమారస్వామి, గ్రామ ప్రజలు, ఈజీఎస్ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# పోనకల్ కార్యదర్శి కవితకు సన్మానం

దుగ్గొండి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మండలంలోని పోనకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గుర్రం కవితను మంగళవారం స్థానిక సర్పంచ్ బొమ్మగాని వెంకటేశ్వర్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. జనవరి 26న గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా గుర్రం కవితను ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి చేతుల మీదుగా అవార్డుగా తీసుకున్న సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చెట్టుపల్లి శివాజీ, వార్డుమెంబర్ పిల్లల వేణు , పీటికె సంజీవరావు, రాసమల్ల సుజాత, గుండె రజిత, దామెర సరోజన, మాదాసి నీల, బండి దివ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

మహిళలు వంటింటికే పరిమితం కాకుండాఆ ఆర్థిక ప్రగతిని సాధించాలని తిమ్మరాయినిపహాడ్ గ్రామ సర్పంచ్ దారావత్ రమేష్ అన్నారు. సెంటర్ ఫర్ పుపిల్ ఫారెస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ చంద్రుతండాలో మంగళవారం మహిళల సాధికారత స్వయం సహకార సంఘాల మహిళలకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ గతంలో కంటే ప్రస్తుతం మహిళలు ఎంతో చైతన్యవంతం అయ్యారన్నారు. ప్రభుత్వాలు అందించే ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. స్వయం ఉపాధిలో మరింత అవగాహన పెంచుకుంటే ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు రవి, ఫీల్డ్ ఫెసిలేటర్ బానోతు వీరన్ననాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికలతో మేడారం మహాజాతర విజయవంతం

**ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్.**

**కోటి 50 లక్షల భక్తులకు సురక్షిత దర్శనం.**

**40 రోజుల నిరంతర బందోబస్తుతో అవాంఛనీయ ఘటనలకు తావులేదు.**





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** గత మేడారం జాతరల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన సమగ్ర ముందస్తు ప్రణాళికలతో 2026 మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరను అధికారులు విజయవంతంగా నిర్వహించారని జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ పత్రికాముఖంగా తెలిపారు.ఎస్పీ స్థాయి అధికారుల నేతృత్వంలో ములుగు జిల్లా పోలీస్ యంత్రాంగం 40 రోజులుగా మేడారంలోనే మకాం వేసి, రాత్రింబవళ్లు విశ్రాంతి లేకుండా అమ్మవారి సేవలో భాగంగా విధులు నిర్వర్తించిందన్నారు. జిల్లా సిబ్బందితో పాటు ఓఎస్డీ ములుగు, డీఎస్పీ ములుగు, ఏఎస్పీ ఏటూరునాగారం, సీఐ పస్రా, ఎస్ఐ మేడారం, ఎస్బీ ఇన్స్పెక్టర్‌తో పాటు ఇతర సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, హోంగార్డులు సమిష్టిగా బందోబస్తు నిర్వహించారన్నారు. 80 లక్షల భక్తులకు ఇబ్బందుల్లేని దర్శనం జాతరకు ముందుగానే మేడారం చేరుకున్న సుమారు 80 లక్షల మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణ, క్రౌడ్ మేనేజ్‌మెంట్ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేశామన్నారు. మేడారం మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా దేవాలయ నిర్మాణం, రహదారులు, మౌలిక వసతుల పనులను అన్ని శాఖల సమన్వయంతో రాత్రింబవళ్లు పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ సహకారంతో జాతరకు ముందే కీలక పనులు పూర్తి చేశారన్నారు.సీఎం, మంత్రుల పర్యటనల సమయంలోనూ కట్టుదిట్టమైన భద్రతమేడారం మాస్టర్ ప్లాన్ పర్యవేక్షణ కోసం గౌరవ రాష్ట్ర మంత్రులు పలుమార్లు, ముఖ్యమంత్రి రెండుసార్లు వేండారం

సందర్శించారన్నారు.పబ్లిక్ మీటింగ్‌లు, కేబినెట్ సమావేశాల సందర్భంగా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ములుగు జిల్లా పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారన్నారు. గత జాతరల్లో గట్టమ్మ దేవాలయం సమీపంలో తలెత్తిన ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈసారి ప్రైవేట్, ఆర్టీసీ వాహనాలకు ప్రత్యేక డైవర్షన్లు, పార్కింగ్ స్థలాలను గుర్తించి అమలు చేశామన్నారు. పస్రా నుంచి మేడారం వచ్చే వాహనాల రద్దీని తగ్గించేందుకు కన్నెపల్లి మీదుగా నేరుగా పార్కింగ్ ప్రాంతాలకు వెళ్లే ప్రత్యేక డైవర్షన్ రహదారి నిర్మాణం జరిగిందన్నారు. దీంతో పస్రా-మేడారం మధ్య ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు ఫలించాయని తెలిపారు.వీఐపీ, వీవీఐపీ భక్తుల రాకపోకలు, చివరి రోజున ఆర్టీసీ బస్సుల ద్వారా భారీగా భక్తుల రాక నేపథ్యంలో గతంలో తాడ్వాయి-మేడారం మధ్య తలెత్తిన ట్రాఫిక్ సమస్యలను ముందే అంచనా వేసి నియంత్రణ చర్యలు చేపట్టారన్నారు. ఫారెస్ట్, వైల్డ్ లైఫ్ చట్టపరమైన పరిమితుల వల్ల కొండపర్తి డైవర్షన్ రహదారి పూర్తికాలేకపోయినా, పటిష్టమైన బందోబస్తుతో ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించారు. భవిష్యత్ జాతరల్లో ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా నివారించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు ప్రణాళికలు రూపొందుతున్నాయి అన్నారు. నేరాలు, ప్రమాదాలు గణనీయంగా తగ్గింపు ఈ జాతరలో దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల కేసులు గణనీయంగా తగ్గినట్లు అధికారులు వెల్లడించారు. ములుగు జిల్లా పోలీసులు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీసు సిబ్బంది సమిష్టిగా కష్టపడి విధులు నిర్వర్తించారన్నారు.సుమారు కోటి 50 లక్షల మంది భక్తులు మేడారం దర్శనానికి వచ్చినప్పటికీ, కొత్త దేవాలయ నిర్మాణం జరిగిన ఈ మహాజాతరలో ఎక్కడా ప్రాణహానీ గానీ, అవాంఛనీయ సంఘటనలు గానీ చోటుచేసుకోకుండా పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి భక్తుడు సురక్షితంగా స్వస్థలానికి చేరేలా చర్యలు చేపట్టామన్నారు. వనప్రవేశం నుంచి వనప్రయాణం వరకు ప్రశాంతతదేవతల వనప్రవేశం నుంచి దేవాలయానికి, తిరిగి దేవాలయం నుంచి వనంలోకి వెళ్లే ఊరేగింపును పోలీసు ఆధ్వర్యంలో అత్యంత సజావుగా, శాంతియుతంగా నిర్వహించామన్నారు. ప్రత్యేక క్యూ లైన్లపై ప్రతిపాదనమేడారం జాతర అనుభవాల నేపథ్యంలో దేవాలయంలో మీడియా ప్రతినిధులు, పూజారులు, యువత, వివిధ శాఖల ఉద్యోగుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని భావించిన అధికారులు, ఈ ప్రతిపాదనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు.పటిష్టమైన క్రౌడ్ మేనేజ్‌మెంట్, సమర్థవంతమైన ట్రాఫిక్ నియంత్రణ చర్యలతో మేడారం మహాజాతరను అధికారుల సహకారంతో విజయవంతంగా ముగించామని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తెలిపారు.

# సమ్మక్క సారలమ్మ జాతరపై విషం చిమ్మితే సహించం

**తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** సమ్మక్క సారలమ్మ జాతర మేడారం అంగరంగ వైభవంగా ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు జీవన విధానం ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు మాఘ పున్నమిలో కోయ పూజారుల ప్రకృతి పూజలతో ఎటువంటి కలమషం లేకుండా జరిగిందని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా. మైపతి అరుణ్ కుమార్ అన్నారు అహర్నిషలు కృషి చేసిన అధికారులకు ప్రత్యేక వందనాలు తెలియచేశారు. మునుపు ఎన్నడు లేనివిధంగా ఆదిమ సంస్కృతి సాంప్రదాయాలతో జరిగిన ఈ జాతరలో నూతనంగా ప్రభుత్వం తీసుకున్న గ్రానైట్ శిలలపై ఆదిమ కొన్ని వేల సంవత్సరాలుగా పడుగ లో ఉన్న లిపి ఇంకొక వెయ్యి సంవత్సరాల కాలం పాటు సజీవంగా ఆదివాసుల అస్తిత్వాన్ని కాపాడేలా ఉన్నప్పటికీ ఇవన్నీ జీర్ణించుకోలేక జాతర అనంతరం జాతర ఫెయిల్యూర్ అని ఒక నినాదం తీసుకుని వచ్చి కొన్ని పత్రికలు కొన్ని రాజకీయ పార్టీలు దుమ్మెత్తి పోయటం ఇది ఆదివాసీల ఆస్తిత్వాన్ని ఆదిమ సంస్కృతికి వ్యతిరేకంగా వ్యవహరించడమే అని అన్నారు మేడారం జాతరలో 13 ఏళ్ల బాలికపై అత్యాచారం ప్రభుత్వం అధికారుల వైఫల్యం అని విషం చిమ్ముతు వార్తలు రాయటం సిగ్గుచేటని అన్నారు. పైగా చతిస్గడ్ యువకులు అత్యాచారం చేసినట్టు పేర్కొనటం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. ఛత్తీస్గడ్ భక్తులంతా కూడా మా కోయ భక్తులు అని కోయ యువకులు ఎక్కడైనా మహిళలు అత్యాచారం చేసినట్టు నేరచరిత్రలో గాని పోలీస్ స్టేషన్ లో గాని ఎక్కడ కనిపించదని, స్త్రీని అత్యంత పవిత్రంగా భావించే మా చత్తీస్గడ్ వాసులు మా ఆదివాసులు ఏ విధంగా మా జాతర లో అత్యాచారం చేస్తారని మండిపడ్డారు.సమ్మక్క సారలమలు అంటేనే అడవి తల్లులని అటువంటి అడవి తల్లుల జాతరలో అత్యాచారాలకు తావు లేదని అన్నారు.ఆ సంఘటనపై తుడుం దెబ్బ ఆదివాసి సంఘాలుగా మేము సైతం విచారణ జరిపామని,అక్కడ జరిగింది కేవలం రెడ్ ట్రూత్ పేస్ట్ కు సంబంధించిన ఒక కంపెనీ వాటిని విక్రయించే క్రమంలో ఒక మహిళ దొంగతనం చేసిందనే దానిపైన చిన్న గొడవ జరిగిన క్రమంలో అక్కడికి ఒక కుటుంబం వచ్చిన సందర్భంలో ఈ కుటుంబం కూడ దొంగతనం చేసిందని నెపంతో ఒక 13 ఏళ్ల పాపని అక్కడున్నవారు మందలించి చేయి చేసుకున్న సందర్భంలో ఆ సందర్భాన్ని అత్యాచారం జరిగినట్టు కొన్ని పత్రికలు వక్రీకరించాయని, అవాస్తవంగా రాయటం ఆ కుటుంబంనీ బజారుకి ఈడ్చటమే అని అన్నారు దానిపై పోలీస్ శాఖ కూడ విచారణ జరిపి నిజనిర్ధారణ చేసిన విషయాని గుర్తు చేశారు.కొంతమంది తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీల జాతర పెరిగిపోవటం ఇష్టం లేక ఇంకా కొంతమంది ఎక్కడ ఏ దేవాలయాలకు లేని ఆదరణ ఈ దేవాలయానికి వస్తుందని గతంలో సమ్మక్క సారలమ్మలు అసలు దేవతలేనా .? అని మాట్లాడిన వారు లాంటి కుట్రలు ఈ జాతరపై ఉన్న మూలంగానే కొన్ని పత్రికలు పనిగట్టుకొని ఈ జాతర పవిత్రతను ఈ జాతర ఔన్నత్యాన్ని ముందు నుండి దెబ్బతీసే కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు.మంత్రి సీత క్కఎటువంటి రాజకీయ దురుద్దేశం లేకుండా సమ్మక్క సారలమని ఒక పండుగగా భావించి అన్ని రాజకీయ పార్టీల యొక్క ప్రాతినిధ్యాన్ని గుర్తిస్తూ అందరికీ ఆహ్వానాలు ఇస్తూ జాతరలో కూడా అందరిని ఒకే రీతిలో స్వాగతం పలికి దర్శనాలు చేయించిందని అన్నారు ఒకవేళ గనుక మంత్రి సీతక్క పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వం పై గనక మీకేమైనా కక్షపూరిత చర్యలు ఉంటే అవి గుడి పై రాజకీయం చేయకుండా బయట చేసుకోవాలని హితువు పలికారు దీనిని బాహ్య సమాజం గమనించాలని సమ్మక్క సారలమ్మ ఆలయం అంశంపై ఇటువంటి దాడులను తిప్పి కొట్టాలని వ్యతిరేకించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు పొడెం.బాబు, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్ కొర్నిబెల్లి ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర నేతలు గొంది రాకేష్ రంజిత్ తుడుం దెబ్బ నాయకులు పొడెం శోభన్ మోకాళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## జిల్లా కలెక్టర్‌కి సన్మానం.

**సన్మానం చేసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం మహా జాతరలో గద్దెల పునర్నిర్మాణంలో అహర్నిశలు శ్రమించి అక్కడే ఉంటూ పనులు పర్యవేక్షించి మేడారం జాతరను విజయవంతం చేసి కలెక్టర్ దివాకర్ టిఎస్ ను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఘనంగా సన్మానించడం జరిగింది.వారికి అసోసియేషన్ డైరీ అందజేశారు. అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, ఇతర రెవెన్యూ అధికారులను కూడా ఈ క్రమంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.సంపత్ రావు, సెక్రెటరీ జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కొమురయ్య, సంఘ నాయకులు ఏం.రాజు,బి.శ్రీనివాస్,లక్ష్మణ్ నాయక్, యశ్వంత్, విజయభాస్కర్, శైలజ, రఫీక్, దుర్గారావు, శంకర్, రాజేశ్వరరావు ,డి.రాజు, బి.బాలయ్య, టి .సారంగపాణి, జి.రాజ్ కుమార్, మాధవి, శీతల్, సునీత, సందీప్, రహీం, అహ్మద్, దేవేందర్రావు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త : ఫిబ్రవరి 3 :**





మంగళవారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్స్ డే సందర్బంగా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పి.హెచ్.సి )లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ మరియు డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ పాల్గొని మాట్లాడుతూ,పొగాకు, గుట్కాలు, సిగరెట్లు, గంజాయి తీసుకోవడం వలన క్యాన్సర్ వస్తుందని, వీటికి దూరంగా ఉండాలని, క్యాన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే వ్యాధి నుండి బయట పడవచ్చని, ఆరోగ్య వంతమైన ఆహారపు అలవాట్లతో మరియు ప్రతి రోజు వ్యాయామంతో ఇటువంటి జబ్బులు రాకుండా చూసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. వైట్ల రిషిత, డా.జి. వి. ఆర్. ఎస్. మిత్ర, శోభ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపురంలో ఘనంగా సీఎం కప్ క్రీడోత్సవాలు.

**మంగపేట ఫిబ్రవరి3, ప్రభాత వార్త.** జడ్పిహెచ్ఎస్ కమలాపురం పాఠశాలలో కమలాపురం గ్రామస్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో పీడి నరేష్ సార్ క్రీడలను నిర్వహించారు.. ఈ సందర్భంగా ఇన్చార్జి హెడ్మాస్టర్ కె నాగమ్మ గారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు ఆడటం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెడ్మాస్టర్ నాగమ్మ ఉపాధ్యాయులు నాగలక్ష్మి పిడి నరేష్ రాజేశ్వరరావు నర్సింగరావు రమేష్ మోలాలి మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# వాటర్ ప్లాంట్‌తో ప్రజల ప్రాణాలకు ప్రమాదమే

**మండలంలో పర్మిషన్ లేని వాటర్ ప్లాంట్‌లు.**

**పరిశుద్ధ పరచని మంచినీళ్లు . పట్టించుకోని అధికారులు**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో విచ్చలవిడిగా గ్రామాలలో వాటర్ ప్లాంట్ లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా,అనుమతులు లేకుండామండలం ఉన్న, గ్రామ గ్రామాన వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ప్రజల జీవన శైలిలో ప్రతినిత్యం మంచినీరుతోనే మనిషి ఆధారిపడి ఉండడం ఆ మంచినీరే వల్లే ప్రజల ఆరోగ్యాలకు ముప్పు వాటిల్లడం ఇప్పుడున్న సమాజంలో నడుస్తున్న తీరు.గోవిందరావుపేట మండలంలో మేజర్ గ్రామపంచాయతీలు అయిన పసర, గోవిందరావుపేట, చల్వాయి ఇలా ఇంకొన్ని గ్రామాలలో ఇష్టానుసారంగా అధికారుల అనుమతులు లేకుండానే వాటర్ ప్లాంట్లను నిర్మిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న వాటర్ ప్లాంట్ యజమానులు.నేటి జీవనశైలికి అనుగుణంగా పట్టణాలలో,గ్రామాలలో అందరూ పరిశుద్ధపరిచిన మంచి నీరు తాగటం అలవాటు చేసుకున్నారు.ఇదే అదునుగా చేసుకొని గోవిందరావుపేట మండలంలోని గ్రామాలలో కుప్పలు,తెప్పలుగా అనుమతులు లేకుండానే అడ్డగోలుగా నిర్మించుకొని ఇంటింటికి వాటర్ సరఫరా చేస్తూ కాసులు పోగేసుకుంటున్న వాటర్ ప్లాంట్ ల యజమానులు. మినిమం అవగాహన లేని వారు కూడా వాటర్ ప్లాంట్ నిర్మించడం వలన కొంత మోతాదులోనే కెమికల్ వేసి మంచినీటివి శుద్ధి చేయాలి అని ఎలాంటి అవగాహన తెలియని వాళ్లు కూడా వాటర్ ప్లాంట్ నిర్మించి ప్రజలకు అంట కట్టడంతో గ్రామాలలో చాలామంది ప్రజలు మోకాళ్ళ నొప్పులు,కీళ్ల నొప్పులు తో ఎంతోమంది ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.మంచినీరు శుద్ధ చేసే సమయాన ఇంత మోతాదులో కెమికల్ కలపాలి అని తెలియకపోవడం వలన అలాంటి



మంచినీరు తాగడం వలన ప్రజల ఆరోగ్యాలు ఖరాబ్ అవుతాయని నిపుణులు అంటున్నారు. తక్కువ పెట్టుబడి తో వాటర్ ప్లాంట్ నిర్మాణాలు జరిగి నిరుద్యోగులకు జీవనభృతి అవ్వడం ఎంతో ఆనందమైనది గాని ఎలాంటి అవగాహన లేనివారు వాటర్ ప్లాంట్లు నిర్మించి మంచినీరు సరఫరా చేయడం వలన ప్రజల ఆరోగ్యం ఎంతో ముప్పు ఉంది అని గోవిందపేట మండలంలోని గ్రామా ప్రజలు అనుకుంటున్నారు. ఇకనైనా అధికారులు అనుమతులు లేని వాటర్ ప్లాంట్ల నిర్మాణాలపై తగు చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని మండల ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు.

# అసత్య ప్రచారాలే బీఆర్ఎస్ అజెండా..

**ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు.**

**మేడారం మహాజాతర ప్రతిష్టకు మచ్చ వేసే కుట్రలు.**

**తప్పుడు ప్రచారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఘాటు వ్యాఖ్యలు.**

మంగపేట ప్రభాత వార్త. ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి గడించిన గిరిజనుల మహోన్నత ఆధ్యాత్మిక పండుగ మేడారం శ సమ్మక్క–సారలమ్మ మహా జాతర ప్రతిష్టను దెబ్బతీయడమే బీఆర్ఎస్ పార్టీ అసలు లక్ష్యమా..? అంటూ ములుగు జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్ర బాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఖండాలు దాటి కోట్లాది భక్తులు అమ్మవార్ల దర్శనానికి వచ్చే మేడారం జాతరను అపఖ్యాతిపాలు చేయడానికి బీఆర్ఎస్ పార్టీ ప్రణాళికాబద్ధంగా అసత్య ప్రచారాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు.ఇటీవల కొన్ని ప్రింట్ పత్రికలు, యూట్యూబ్ ఛానెల్స్‌లో మేడారం జాతరకు సంబంధించి ప్రచురితమైన కథనాలు పూర్తిగా అవాస్తవమని, వాటికి వాస్తవాలతో ఏమాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు.మైనర్ బాలిక అంశంలో తప్పుడు కథనాలు బీఆర్ఎస్ పార్టీ స్వార్థ రాజకీయాల కోసం ఒక అమాయక కుటుంబాన్ని ముందుకు నెట్టి, మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందంటూ సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తలు ప్రచారం చేయడం దారుణమని కర్రి నాగేంద్రబాబు అన్నారు.అసలు ఆ సంఘటనకు సంబంధించిన వాస్తవాలు భిన్నమని,బాలిక తమ్ముడే స్వయంగా ఒక కిరాణా దుకాణంలో దొంగతనం ఘటన జరిగిందని, దాన్ని వక్రీకరించి అసత్య వార్తలుగా మలిచారని స్పష్టం చేశారు. ఈ తప్పుడు



ప్రచారాల వల్ల తమ కుటుంబాన్ని బద్నాం చేస్తున్నారని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసిందన్నారు.తప్పుడు కథనాలు రాసిన ప్రింట్ మీడియా, ఈ–పేపర్లు, యూట్యూబ్ ఛానెల్స్‌పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా ఎస్పీని కోరారు చేశారు. అలాగే, కొందరు నాయకులు తమ రాజకీయ లాభాల కోసం అమాయక కుటుంబాలను రోడ్డు మీదకు లాగడం అత్యంత బాధాకరమని, ఇలాంటి నీచ రాజకీయాలకు తెరదించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ ఘటనపై ములుగు జిల్లా ఎస్పీ సమగ్ర విచారణ జరిపి, నిజాలు వెలికి తీసి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని తెలిపారు.మేడారం జాతరపై దుష్ప్రచారాలకు కళ్లెం వేయాలని, మేడారం మహాజాతర ఆధ్యాత్మికతను, గిరిజనుల విశ్వాసాలను దెబ్బతీసే ప్రయత్నాలను ప్రజలు గుర్తించాలని, అసత్య ప్రచారాలను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని కర్రి నాగేంద్రబాబు స్పష్టం చేశారు.

# మేడారానికి "యునెస్కో" గుర్తింపు మంత్రి సీతక్క తోనే సాధ్యం

**మంగపేట ఫిబ్రవరి3, ప్రభాత వార్త.**

మేడారం జాతర విజయవంతంలో మంత్రి సీతక్క కృషి ఎనలేనిది. కలెక్టర్, ఎస్పీ మరియు అధికారులందరికి ధన్యవాదములు. జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన కుంభమేళా మేడారం సమ్మక్క సారక్క మహా జాతర ముని పెన్నడూ లేని విధంగా విజయవంతమైందని జాతర విజయవంతం కావడంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క కృషి ఎనలేనిదని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు మంగళ వారం స్థానిక విలేఖరులతో సాంబశివరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి వందల కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి బావితరతరాలకు గుర్తుండే విధంగా వేయి సంవత్సరాల చరిత్రను నిర్మించిన మహనీయురాలు మంత్రి సీతక్క అన్నారు జాతర నిర్వహణలో మంత్రి సీతక్కకు వచ్చిన మంచి పేరును తట్టుకోలేని కొందరు రాజకీయ కుట్రలకు పాల్పడడం విచారకరమన్నారు ప్రపంచ దేశాల



నుండి భక్తులు వచ్చి మేడారం జాతర అద్భుతం అని కితాబిస్తుంటే స్థానిక ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా సీతక్క ప్రతిష్టను తగ్గించలేరన్నారు మేడారం జాతరపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తాను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు దుష్ప్రచారం చేసే వ్యక్తులు లేదా వ్యవస్థల పట్ల తాము క్షమా గుణం కలిగి ఉన్నా సమ్మక్క సారలమ్మలు వారికి తగిన శాస్తి చేస్తారని అన్నారు రాబోయే రోజుల్లో మేడారం జాతరకు యూనిస్కో గుర్తింపు తీసుకురావడం సీతక్కతోనే సాధ్యమని సాంబశివరెడ్డి అన్నారు పదిహేను రోజులపాటు కరోబార్ నుండి కలెక్టర్ వరకు వేలాదిమంది సిబ్బంది ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ఎస్పీ అహర్నిశలు కష్టపడి పనిచేసి మేడారం మహా జాతరను విజయవంతం చేసిన వారందరికీ పేరుపేరున అభినందనలు తెలిపారు.

## ఏటూరునాగారం వార్త

# కాలువ పూడికతీత పనులు చేసుకుంటున్న రైతులు

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**



మండలంలోని కోట కాలువ రైతులు త్వరగా నీరు పారే విధంగా స్వయంగా తమ కాలువను తామే శుభ్రం చేసుకుంటున్నారు. మంగళవారం ఆయకట్టు కోట కాల్వ రైతులు కాలువలో పెరిగిన పిచ్చి మొక్కలను గడ్డిని వ్యర్థాలను తొలగించి నేరుగా వేగంగా నీరు పారే విధంగా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట కాలువ ఆయకట్టు రైతులు మాట్లాడుతూ, ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని కాకుండా తమ పని తానే చేసుకునే విధంగా ముందుకు కదలడం జరిగిందని అన్నారు. ప్రభుత్వానికి చెప్పిన కాంట్రాక్టర్ అని టెండర్ అని ఆలస్యం అవుతుంది. నాట్లు జోరుగా వేస్తున్నందున నీరు త్వరగా అందే విధంగా తమ కాలువను తామే శుభ్రం చేసుకోవాలని రైతులంతా ఐక్యంగా కలిసి రావడం జరిగిందని అన్నారు. కాగా రైతులు తమ కాలువను తామే శ్రమదానంతో శుభ్రం చేసుకోవడం ఇతర కాలువ రైతాంగానికి స్ఫూర్తిగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కాలువ పూడికతీత పనులకు ఐక్యంగా కదిలిన రైతులను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

# రామప్పలో స్విట్జర్లాండ్ దేశస్తులు, కేంద్ర ప్రభుత్వ అధికారులు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త : ఫిబ్రవరి 3 :**



పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ సంపద కలిగిన రామప్ప దేవాలయాన్ని స్విట్జర్లాండ్ దేశస్తులు ఫ్రైస్ బాప్టియన్, క్రిస్టీనా జాక్విస్ దర్శించుకున్నారు. అలాగే ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్ సర్వీస్ కు చెందిన కేంద్ర ప్రభుత్వ అధికారి అఖిల్ కుటుంబ సభ్యులతో పాటు దర్శించుకున్నారు. దేవాలయం పూజారులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదములు అందించి ఆశీర్వచనం చేశారు. గైడ్ విజయ్ వెంకటేష్ ల ద్వారా దేవాలయం యొక్క విశిష్టతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, దేవదాయ, శాఖ సిబ్బంది తో పాటు టూరిస్ట్ పోలీసులు అరుణ్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీవిద్య కేంద్రాలను అంగన్వాడి సెంటర్లలోనే నిర్వహించాలి

ప్రభాతవార్త సుబేదారి:

ప్రీ ప్రైమరీ,పీఎం శ్రీవిద్య కేంద్రాలను అంగన్వాడి సెంటర్లలోనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేశారు.అంగన్వాడి ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి,సిఐటియు జిందాబాద్,కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ వ్యతిరేక విదానాలు మానుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు..ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంగన్వాడి కేంద్రలకు పోటీగా పీఎం శ్రీవిద్య,ప్రీ ప్రైమరీ సెంటర్లను తీసుకొచ్చారని వాటిని తక్షణమే అంగన్వాడి సెంటర్లకు అప్పగించాలని రమేష్ డిమాండ్ చేశారు, అంగన్వాడి కేంద్రాలకి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేసారు, ఒక పక్కన ఐసిడిఎస్ కు నిధులు తగ్గిస్తూ కొత్తగా ఇలాంటి సెంటర్లను ఏర్పాటు చేయడం మూలంగా అంగన్వాడీ ఉద్యోగులలో ఆభద్రతాభావం ఏర్పడిందని, ఐసిడిఎస్ ను భలోపేతం చేయాలని పోరాడుతుంటే వాటిని పక్కనపెట్టి హనుమకొండ జిల్లాలో 70 ప్రీ ప్రైమరీ స్కూలు ఓపెన్ చేయడం సరైన కాదని ఆయన అన్నారు, నూతన విద్యా విధానంలో భాగంగా




ఈసెంటర్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని తక్షణమే రద్దు చేయాలని ఉత్తమ ఉన్న అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇచ్చి నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలనీ కోరారు, అంగన్వాడిలకు రిటైర్మెంట్ బెనిఫిట్ తక్షణమే అందించాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు..ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయు వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, బొట్ల చక్రపాణి, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు కె రమాదేవి, కార్యదర్శి కె జోష్ణ, ఆఫీస్ బేరర్స్ కె జమున, దుర్గం రజిత,గోడిశాల అనిత, ఎస్ కోమల, నిర్మల, యన్ లక్షీ ్మ, సామల కవిత లతో పాటు అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు..

## ఉన్నత సమాజంకోసం సీనియర్ సిటిజన్స్ స్పందన ఎంతోవసరం



ఫిబ్రవరి 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

: సమాజ ఔన్నత్యం కోసం అనుభవగ్న్యులైన సీనియర్ సిటిజన్స్ సేవలు ఎంతో అవసరమని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ గుగులోత్ వీరన్న అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా పరిషత్ హాలులో!! సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో పదవీ విరమణ చేసిన జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి జట్టి జయంతి కి చేసిన సన్మాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనేక రంగాల్లో విశేష అనుభవంతో పదవీవిరమణ చేసిన సీనియర్ సిటిజన్స్ యొక్కస్వచ్ఛంద సేవలు ఈ సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థుల్లో, యువతలో పొడసూపుతున్న అనేక అసాంఘిక పోకడలను రూపు మాపాలంటే సీనియర్ సిటిజన్స్ యొక్క నైతిక బోధన అవసరమని అన్నారు. నిబద్ధతతో ఆదర్శవంతమైన సేవలందించి పదవీ విరమణ చేసిన జట్టి జయంతి సేవలు సమాజానికి అందించాలని అన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్, సాజిక ఉద్యమకారులు వెంకట్ నారాయణ మాట్లాడుతూ ఉద్యోగులు సామజిక సేవా దృక్పతం ఉన్నపుడే ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించగలరని, ఉద్యోగానంతరం వారి సేవలు వివిధ రంగాల్లో కొనసాగాలని అన్నారు. వీవరమణ చేపట్టిన జయంతి మాట్లాడుతూ తన పదవీ కాలంలో ఎదుర్కొన్న అనేక ఒడిదుడుకులు తనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయని, సమిష్టి కుటుంబంనుండి వచ్చిన తనకు జిల్లాస్థాయిలో వివిధస్తాయిల్లో సేవలందిస్తున్న సిబ్బందితో సమైక్యంగా సులభంగా పనిచేయగాలిగానని అన్నారు. కార్యక్రమానికి సీనియర్ సిటిజన్స్అ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రిటైర్డ్ డి. ఎస్. పి దామెర నర్సయ్య అధ్యక్షత వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ టి. వి సుజాత కుమారి, సి.డబ్ల్యూ.సి సభ్యులు దామోదర్, చైల్డ్ఎ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, ఆర్. ఓ హరికృష్ణ,!! సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నాగులాగాం నర్సయ్య, హనుమకొండ కార్యదర్శి తేరాల యుగంధర్, కొండబత్తిని రాజేందర్!! శ్రీనివాసమూర్తి, లక్షీ ్మనారాయణ, రవీందర్ గౌడ్, ఎలగందుల రమేష్, గంటి సాంబయ్య, అనుగం జనార్ధన్, పరకాల సంస్థ అధ్యక్షులు నరసింహ రాములు, బన్ను ఆరోగ్యదా సేవా సంస్థ శ్రీధర్, వివిధ ప్రాంతాలనుండి సీనియర్వి సిటిజన్స్వి సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.!!

## సీఎం కప్ పోటీలు విజయవంతం చేయాలి

ప్రభాతవార్త సుబేదారి:



హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ పోటీలు విజయవంతం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి అజీజ్ ఖాన్ తెలిపారు. పోటీల సన్నాహక సమావేశం మంగళవారం జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అజీజ్ ఖాన్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికి తీయాలని లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 4, 5వ తేదీలో హనుమకొండ జేఎన్ ఎస్ స్టేడియంలో జరిగే నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. హనుమకొండ, కాజీపేట మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. అథ్లెటిక్స్, ఫుట్ బాల్, కబడ్డీ, ఖో ఖో, రెజ్లింగ్, వాలీబాల్, యోగ, చెస్, క్యారం, కరాటే, బ్యాడ్మింటన్, బేస్ బాల్, బాక్సి ంగ్, సైక్లింగ్, హ్యాండ్ బాల్, జూడో, కిక్ బాక్సి ంగ్, నెట్ బాల్, స్విమ్మింగ్, రెజ్లింగ్ ఉష్ తదితర క్రీడాంశంలో పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ రెండు రోజులపాటు జరిగే పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి వీరన్న, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి శ్యాం ప్రసాద్, కాకతీయ యూనివర్సి టీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సి పాల్ భాస్కర్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, పీడీ లు, పీ ఈ టీ లు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండల స్థాయి ముగింపు వేడుకలు

.నడికుడ, ఫిబ్రవరి 03(ప్రభతవార్త):



గత రెండు రోజులుగా జరుగుతున్నటువంటి సీఎం కప్ నడికుడ మండల స్థాయి ముగింపు వేడుకలు అథ్లెటిక్స్ యోగా విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఎంపీవో మార్గవి రెడ్డి,ఎంఈవో హనుమంతరావు, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ రాయకంటి సుభాష్ , క్లస్టర్ ఇన్చార్జ్ పీడీలుప్రేమానందం, రాంబాబు, ప్రతిమారాణి, ఎ శ్రీనివాస్ తెలుగు ఉపాధ్యాయులు, జీవన్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీలలో గెలుపొంది సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులు పరకాల నియోజకవర్గస్థాయి క్రీడలకు, మరియు జిల్లా సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొంటారు,

## కాంగ్రెస్-బీజేపీ నాయకుల చేరికలు.

.పరకాల ఫిబ్రవరి 3 (ప్రభాత వార్త)

మున్సి పల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పరకాల పట్టణంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను వీడి 12వ, 14వ వార్డులకు చెందిన కీలక నాయకులు మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలోమాజీ కో-ఆప్షన్ ఎండి ఖాజా, ఎండి అబ్రార్, ఏరుకొండ అవినాష్, బాలాజీ బ్రహ్మం, కనుగుల నరేష్, బోయిని గణేష్, దంచనాల హరీష్, బండి అభిలాష్, దంచనాల శ్రీకాంత్, బండ అరవింద్ (కన్ని) తో పాటు పలువురు నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రముఖ డెంటిస్ట్ కవితా రెడ్డి

ఫిబ్రవరి 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:హనుమకొండలోని ప్రముఖ డెంటిస్ట్ కవితా రెడ్డి సోమవారం తన హాస్పిటల్లో వార్త క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా తెలియజేస్తూ వార్తలు ప్రచురిస్తున్న వార్త దినపత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తమ వార్తల ద్వారా అధికారులకు రాజకీయ నాయకులకు తెలియజేస్తూ ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తున్న వార్త దినపత్రిక యాజమాన్యానికి, వార్త రిపోర్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తమ హాస్పిటల్ లో సింగరేణి సహాయత, పోలీసు భద్రత, ట్రాన్స్కో, జెన్కో తదితర ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ ద్వారా తమ హాస్పిటల్లో డెంటల్ కు సంబంధించి ఆధునిక ట్రీట్మెంట్ ఇవ్వబడుతుందని తెలియజేశారు. మరియు పేదవారికి అందుబాటులో డెంటల్ కి సంబంధించి తమ సర్వీస్ను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె భర్త ప్రముఖ కాంట్రాక్టర్ జైహింద్ రెడ్డి, ఆర్థో డాక్టర్ మృనాల్, హాస్టల్ స్టాఫ్ సుమలత, అఖిల్, ప్రేమ, కీర్తన, ఫాతిమా, రాజిరెడ్డి, శ్యామల, దినేష్, రవళి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ లైన్స్ క్లబ్ ద్వారా అవార్డు అందుకున్న గుండ్ల శ్రీనివాస్



ఫిబ్రవరి 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:వర్ధన్నపేట లైన్స్ క్లబ్ అధ్యక్షుడిగా పనిచేసి ఎంతోమందికి ఉత్తమ సేవలందించిన హనుమకొండ కు చెందిన గుండ్ల శ్రీనివాస్ ని అంతర్జాతీయ లైన్స్ క్లబ్ గుర్తించింది. గుండ్ల శ్రీనివాస్ లైన్స్ క్లబ్ సేవలకు గాను నెట్ గైన్ అవార్డు ను అంతర్జాతీయ లైన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు ఫ్యాబ్రిసీయో వొలివేరియా అందించారు. ఈ అవార్డు గుండ్ల శ్రీనివాస్ లైన్స్ క్లబ్ మిషన్ కు లక్ష్యాలకు చేసిన సేవలకు గుర్తింపు అని, క్లబ్బు బలంగా ఉండటం వల్ల సమాజానికి మంచి చేయగలుగుతున్నారని, మీ కృషి, దయాభావం, ఇతర లైన్స్ క్లబ్ సభ్యులకి, సమాజానికి, ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని, మేక్ యువర్ మార్క్ అనే నినాదాన్ని మీరు నిజంగా అమలు చేస్తున్నారని, మీ సేవలకు నెట్ గైన్ అవార్డుతోపాటు నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని లైన్స్ క్లబ్ అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు ఫ్యాబ్రిసియో వోలివేరియా కొనియాడుతూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## కాకతీయ జూ పార్క్ లో తెల్ల పులి మృతి

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ జిల్లా హంటర్ లోని కాకతీయ జూ పార్కులో 14 సంవత్సరాల తెల్ల పులి మరణించింది పులులు సాధారణ జీవిత కాలం 12 సంవత్సరాలు కానీ ఈ తెల్ల పులి 14 సంవత్సరాలు జీవించి వృద్ధాప్య, గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమైన విషయమని అటవీశాఖ అధికారి మయూరి తెలియజేశారు నిబంధనల ప్రకారం పోస్టుమార్టం నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక పంపనట్లు తెలిపారు

# సంక్షేమ పథకాలతో ఓట్లు అడుగుతం

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

వర్ధన్నపేట/వరంగల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజల దగ్గరకు పోయి ఓట్లు అడుగుతామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులతో చర్చకు సిద్ధమని రోడ్లు అబివృద్ధి చేస్తే సరిపోదు, పది సంవత్సరాలలో ఎందుకు ఇండ్లు ఇవ్వలేక పోయావో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణంలో 140 ఇండ్లు ఇచ్చిన ఘనత మాకే దక్కుతుందన్నారు. బి.ఆర్.ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఒక్కరేషన్ కార్డు ఇవ్వలేక పోయిందని కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులకు కండ్లు లేని కబోదులని వారు వస్తే ఇండ్లు చూపిస్తామన్నారు. 12 వార్డులకు 12 గెలిచి వర్దన్నపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. 2 కోట్లతో బంజార భవనం వంద పడుకల దవాఖాన వర్దన్నపేట పట్టణంలోనే నిర్మిస్తామని గత ప్రభుత్వం ఎటువంటి ప్రోసిడింగ్ లేకుండా శంకుస్థాపన చేశారన్నారు. దేవదాయ భూమి లో దవాఖాన కట్టి చూపిస్తామని గత ప్రభుత్వం దేవదాయ భూమిలో ఏవిధంగా నిర్మాణం చేశారో అదే విధంగా నిర్మిస్తామన్నారు. నేను మున్సిఫ్ కోర్టు తేచ్చానని, తండాలను గ్రామపంచాయతీ చేసి చూపిస్తా, పక్కనే ఉన్న యాద్రాది భువనగిరిలో చేశారు. అదేవిధంగా చేస్తామని మా మంత్రి హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్రావు, జిల్లా అధ్యక్షుడు అయూబ్ , టెస్కాబ్ మాజీ చైర్మన్ మార్నేనేని రవీందర్రావు, పిన్నింటి అనిల్ రావు, మాజీ పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## వర్ధన్నపేట మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగురవేస్తాం

### మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట/ వరంగల్ ఫిబ్రవరి 3 ప్రభాత వార్త



వర్ధన్నపేట మున్సిపల్ పై బీజేపీ జెండా ఎగుర వేస్తామని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నాలుగు , ఐదు వార్డులోని కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీల నుండి సుమారు యాభై మంది యువకులు బీజేపీ లో చేరడం జరిగింది. వారిని వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ గుజ్జుల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి, కార్పొరేటర్ గందే నవీన్, కొత్తపల్లి రాజేశ్వర్ 4వ వార్డు ఇంచార్జి జడ సతీష్, కుందూరు మహేందర్ రెడ్డి, మహిళా నాయకురాలు మంజుల రెడ్డి, పర్వతగిరి మాజీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్, జాటోత్ వినోద్, శ్రీను, రమేష్, యాకుబ్, వినోద్, దినేష్, అనిల్, సిద్ధూ, నితిన్, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు...

## ఇంతకీ ఈ వాహనం ఎవరిది..?

### మూడెండ్లుగా రోడ్డు ప్రక్కన ఉన్న గుర్తు తెలియని వాహనం

### రోడ్డు ప్రమాదం కారణమా, దొంగలు విడిచిన ప్రయత్నమా

### లక్ష విలువ చేసే ఇనుమును ఎందుకు వద్దానుకున్నారు

### వాహనం వదిలేయడానికి అసలు కారణం ఏమిటి..

వరంగల్ క్రైం ఫిబ్రవరి3 ప్రభాతవార్త

వాహనం చెడిపోతే రిపేర్ చేసుకుంటాము లేదా ఒక వేళ అధిక లాభం వస్తే పైసల కోసం అమ్ముకుంటాము. ఉత్త పుణ్యానికి పైసలు వచ్చే వస్తువులను మాత్రం ఎవరూ వదిలేసు కోలేము. దానికి విరుద్ధంగా లక్షలు విలువ చేసే వాహనం మూడెండ్లకు పైగా రోడ్డు ప్రక్కన వదిలేసి వెళ్లిపోవడంతో బాటసారులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఒక వేళ జరుగరాని సంఘటన జరుగుతే వదిలేసి ఉండచ్చు తప్ప, ఎవరూ ఇలాంటి వెర్రి పని చేయారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి మామునూరు ప్రాంతంలోని హెచ్ ఆర్ సి ఫంక్షన్ హాల్ దగ్గరలో ఎయిర్ పోర్ట్ ప్రహరి గోడ ప్రక్కన బులోర గూడ్స్ వాహనం మూడెండ్లకు పైగా అక్కడే ఉంటుంది. ఎవరో కావాలని వదిలేసి వెళ్ళారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. లేకుంటే ఇంత పెద్ద వాహనం ఎలా విడిచి పెడుతారని బాటసారులు ప్రశ్నిస్తున్నారు. ఈ వాహనంతో రోడ్డు ప్రమాదం చేశారా లేక దొంగలు ఎత్తుకెళ్లి దొరుకుతామనే భయంతో ఇక్కడ రోడ్డు ప్రక్కన వొదిలేసి పోయారా అనే అనుమానం లేక పొలేదు. ఈ రెండింటిలో ఏ ఒక్క సంఘటన జరిగిన సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి మరు క్షణం విచారణ జరిపి వాహనం పై దర్యాప్తు చేసి ఆధారాలు సేకరించేవారు. ఒక వేళా ఫైనాన్స్ పరిస్థితులు వల్ల సుదూర ప్రాంతం నుండి వాహనాన్ని తీసుకువచ్చి ఇలా వదిలేసి వెళ్ళారా అనేది మరో కోణం. ఏది ఏమైనా ఎయిర్ పోర్ట్ పనులు జరుగుతున్న వేళా ఇలా ఏలాంటి ఆదారం లేని వాహనం ఉండడం ప్రమాద కరమని పలువురు భావిస్తున్నారు.



## పర్యాటకులను ఆకర్షిస్తున్న కోట కట్టడాలు

వరంగల్ సిటి ఫిబ్రవరి3 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమైన చారిత్రక సంపదగా నిలుస్తూ, పర్యాటకులను నిరంతరం ఆకర్షిస్తోన్న వరంగల్ కోటను పెద్ద సంఖ్యలో మంగళవారం పర్యాటకులు సందర్శించారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ వరంగల్ కోటలోని వివిధ స్మారక చిహ్నాల చరిత్ర, శిల్పకళా విశిష్టతలను, కోట చుట్టూ ఉన్న అద్భుతమైన రాతి కట్టడాల ను సందర్శకులకు వివరించారు. ప్రత్యేకంగా నల్లరాతి పై చెక్కబడిన అద్భుతమైన శిల్పాలను చూసి పర్యాటకులు మంత్ర ముగ్ధులయ్యారు. శిల్పాల నైపుణ్యం, వాటి విశిష్టత సందర్శకులను ఎంతో ఆకట్టుకుంది. అదేవిధంగా ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్ అధికారి అఖిల్ వరంగల్ కోటను సందర్శించి కాకతీయుల చారిత్రక కట్టడాల ను చూసి వాటి గొప్పతనాన్ని ప్రశంసించారు.

## ఆర్థిక బలోపేతానికి దోహదపడే కేంద్ర బడ్జెట్

### - ప్రొఫెసర్ సుంకరి జ్యోతి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

భారతదేశ ఆర్థికవ్యవస్థను మరింత బలోపేతంచేసే దిశగా 2026-27 వార్షిక కేంద్ర బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి స్పష్టం చేశారు. ఆదాయం, వ్యయం మధ్య సమతూకాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బడ్జెట్ రూపకల్పన జరగడం విశేషమని ఆమె అభిప్రాయపడ్డారు. దేశంలో లభ్యమయ్యే సహజ వనరులు, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటే ఆర్థిక అభివృద్ధి వేగవంతమవుతుందని ఆమె పేర్కొన్నారు. మంగళవారం ఆర్ట్స్ కళాశాలలోని అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన 2026-27 కేంద్ర బడ్జెట్పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రసంగిస్తూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు పొందిన భారతదేశంలో జనాభాకు అనుగుణంగా ఆర్థిక వనరుల సమీకరణ అత్యంత అవసరమని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగాలబలోపేతానికి ఈ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించడం దేశ ఆర్థిక పరిపుష్టతకు దోహదపడుతుందని వివరించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన అర్థశాస్త్ర విభాగాధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్కుమార్ లోతు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ సాధారణ స్వరూపంలో ఉండటం వల్ల అన్ని వర్గాలను నిరాశపరిచిందని అభిప్రాయపడ్డారు. సామాన్య ప్రజల అవసరాలను నేరుగా తీరుస్తున్న విధానాలు ఇందులో తక్కువగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. అర్థశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ శేషు, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ హరిశంకర్ తమ అభిప్రాయాలు వ్యక్తంచేస్తూ ఈ బడ్జెట్ సామాన్య ప్రజల కంటే పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు ఎక్కువగా అనుకూలంగా రూపొందినట్లు కనిపిస్తోందని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను నేరుగా మెరుగుపరిచే చర్యలు మరింత స్పష్టంగా ఉండాల్సిందని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, డాక్టర్ దాస్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ రాజు, పీఆర్ఓ డాక్టర్ ఆదిరెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన హోంగార్డుకి ఆర్థిక సహాయం

### చేయూతను అందించిన తోటి ట్రాఫిక్ పోలీసులు

వరంగల్ క్రైం ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ డి.శ్యామ్ బాబు గత నెల 22వ తారీఖున తన ఇంటి నిర్మాణం పనుల్లో నిమగ్నమై ఉండగా, ఆకస్మికంగా కుక్కలు మీదకు రావటంతో, కాలుజారి భవనం మీద నుండి కింద పడిపోయాడు. ఈ క్రమంలో హోంగార్డుకు వెన్నుపూస, కాలుకు తీవ్రగాయాలు కావడంతో స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన భాగాలకు శస్త్ర చికిత్సలు చేయించడంతో, పెద్ద మొత్తం చికిత్స ఖర్చు కావడంతో ఈ ఖర్చు హోంగార్డు జీవితానికి భారంగా మారింది. విషయం తెలుసుకున్న హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది తమ వంతు సహాయంగా 50వేల రూపాయలు అందించడం తో పాటు, హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి చెల్లించాల్సిన చికిత్స బిల్లులో మరో 45 వేల రూపాయల మినహాయింపు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## కేయూ బీటెక్ పీజీ ఎంసీఏ పరీక్షలు వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 7, 10తేదీలలో నిర్వహించాల్సిన బి.టెక్ మొదటి సంవత్సరం, మొదటి సెమిస్టర్ పరీక్షలను ఫిబ్రవరి 16, 18 తేదీలకు వాయిదా వేసినట్లు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా, ఫిబ్రవరి 10 తేదీన నిర్వహించాల్సిన పి.జి. పరీక్షను ఫిబ్రవరి 18తేదీకి, ఫిబ్రవరి 11తేదీన నిర్వహించాల్సిన ఎంబీఏ, ఎంసీఏ పరీక్షను ఫిబ్రవరి 19తేదీకి వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, సంబంధిత కళాశాలల యాజమాన్యాలు ఈ మార్పులను గమనించాలని ఆయన సూచించారు. మిగిలిన అన్ని పరీక్షలు యథావిధిగా, ముందుగా నిర్ణయించిన కేంద్రాలు షెడ్యూల్ ప్రకారం కొనసాగుతాయని స్పష్టంచేశారు.

# ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా శిక్షణ నోడల్ అధికారి మధురి షా సమన్వయంతో ప్రిసైడింగ్ అధికారులు (పీఓలు), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓలు) కోసం ఐడీఓసీ, జనగాం లో జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేశారు. తెలంగాణ మున్సిపాలిటీలు చట్టం, 2019 రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, పోలింగ్ విధానాలపై మాస్టర్ ట్రైనర్లు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతు పోలింగ్‌కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి పూర్తి బాధ్యతలు అధికారాలు



తెలుసుకోవాలని ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్‌బుక్ ఒక మార్గదర్శక పుస్తకమని ఎన్నికల చట్ట నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. బ్యాలట్ బాక్సులను తెరవడం, మూసివేయడం, సీలింగ్, భద్రపరచడం బ్యాలట్ పేపర్ల జారీ, నిర్వహణ, లెక్కలతయారీ, ఓటరు గుర్తింపును రాష్ట్రఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు పత్రాల ఆధారంగా మాత్రమే నిర్ధారించాల్సిన విధానం ఇండెలిబుల్ ఇంక్ వినియోగం ద్వారా ద్వంద్వ ఓటింగ్ నివారణ ఓటు గోప్యత పరిరక్షణ, క్యూల నియంత్రణ, మార్క్డ్ ఓటరు జాబితా, ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీ, బ్యాలట్ పేపర్ అకౌంట్ వంటి చట్టబద్ధ రికార్డుల సరైన నిర్వహణ, పోలింగ్ ప్రారంభం, పోలింగ్ కొనసాగింపు, పోలింగ్ ముగింపు అనంతర ప్రక్రియలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. తక్కువ వయస్సు అనుమానం ఉన్న ఓటర్లు, కౌంటర్‌ఫాయిల్‌పై సంతకం చేయని సందర్భాలు, పోలింగ్ ముగింపు సమయానికి క్యూలో ఉన్న ఓటర్లకు అనుసరించాల్సిన విధానాలని పీఓ, ఏపీఓలు తెలుసుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జనరల్ ఆబ్జర్వర్ నరసింహారెడ్డి పర్యవేక్షించి, పోలింగ్ సిబ్బందితో పరస్పర చర్య జరిపారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాతత్వం, క్రమశిక్షణ చట్టపాలన తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు మెరుగు రామరాజు, కె. సురేందర్ రెడ్డి ఎన్నికల చట్టాలు, ప్రాయోగిక అంశాలపై లోతైన శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, జనగాం, మహేశ్వర్‌రెడ్డి ఘన్పూర్ స్టేషన్, రాధా కృష్ణ, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బంది ఎన్నికలపట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలి

### - నామినేషన్ల ఉపసంహరణ కేంద్రం పరిశీలన
### - అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

**జనగామ టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా భద్రత ఏర్పాట్లు, సమయపాలనపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ వారికి సూచించారు. జనగామ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా జనగామ మున్సిపాల్ కార్యాలయంలో నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ సజావుగా ఎన్నికల నియమావళి




ప్రకారం జరుగుతోందా లేదా అనే అంశాన్ని ఆయన సమగ్రంగా సమీక్షించారు. పరిశీలన సందర్భంగా అభ్యర్థులు, ఎన్నికల సిబ్బంది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కౌంటర్ల నిర్వహణ, రికార్డునిర్వహణ, భద్రత ఏర్పాట్లు, సమయపాలనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం జనగామ పట్టణంలోని ఏకశిల బీఎడ్ కళాశాలలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ కౌంటింగ్ హాల్స్, టేబుల్ అమరికలు, భద్రత చర్యలు, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, తాగునీరు, శౌచాలయ సదుపాయాలు, విద్యుత్ సరఫర, ఫైర్‌సేఫ్టీ ఏర్పాట్లపై ఆయన విపులంగా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతు నామినేషన్ల ఉపసంహరణ నుండి కౌంటింగ్ వరకు ప్రతిదశ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని, ప్రతికేంద్రంలో చట్టబద్ధత, పారదర్శకత భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవో జనగాం, మున్సిపల్ కమిషనర్, జనగాం, తహసీల్దార్, జనగాం, ఈడీఎం, మాస్టర్ ట్రైనర్, సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతులు చేయాలంటూ ధర్నా

**బచ్చన్నపేట, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :**

జనగామ - సిద్దిపేట రహదారిని వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేస్తూ ఫైట్ ఫర్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో మంగళవారం భారీ రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. జనగామ జిల్లాలోని కొడవటూరు కమాన్ క్రాస్ నుంచి బచ్చన్నపేట ఎస్సార్ పెట్రోల్ బంక్ వరకు గుంతలమయంతో అధ్వానంగా మారిన జనగామ - సిద్దిపేట రహదారిని వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేస్తూ ఫైట్ ఫర్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. దీంతో రెండుగంటల పాటు నిర్వహించిన ధర్నాలో జనగామ, ఆలేరు, సిద్దిపేట వైపు వెళ్లే వాహనాలు ఎక్కడెక్కడ నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం మూలంగా ప్రతిరోజు ఎంతోమంది ఈ గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారన్నారు. బైకులపై వెళ్లిన పలువురు యువకులు మృతి చెందిన సంఘటనలు ఎన్నో జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పత్రికల ద్వారా



సమస్యను విన్నవించిన కూడా అధికారయంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వివిధ వ్యాపారాలు చేసుకుంటున్న వారి షాపుల్లోకి విపరీతంగా దుమ్ము వెళ్లడంతో వారు అనారోగ్యాల బారిన పడుతున్నారని, మాస్క్ పెట్టుకుంటే తప్ప షాపులో కూర్చోలేని దుస్థితి నెలకొందన్నారు. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ హస్సేన్ రాస్తారోకో వద్దకు చేరుకుని రోడ్డు నిర్మాణంపై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో ఫైట్ ఫర్ బచ్చన్నపేట యూత్ సభ్యులు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## జనగామ వార్త



### ఏర్పాట్లను సమీక్షించిన జనరల్ అబ్జర్వర్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నియమించబడిన జనరల్ అబ్జర్వర్ ఎ.నర్సింహారెడ్డి స్టేషన్‌ఘనపూర్, జనగామ మున్సిపాలిటీ పరిధిలోని నామినేషన్ ఉపసంహరణ కేంద్రం, డిస్ట్రిబ్యూషన్ / రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్‌ను మంగళవారం సందర్శించి అక్కడి ఏర్పాట్లను సమీక్షించారు. ఈసందర్భంగాజనరల్ అబ్జర్వర్‌కు ఎన్నికలకు సంబందించిన



ప్రస్తుత ఏర్పాట్లు అలాగే తీసుకుంటున్న చర్యలపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన భద్రతా చర్యలు, మెటీరియల్ నిల్వ విధానం, సీసీ కెమెరా పర్యవేక్షణ, రికార్డ్ నిర్వహణ వంటి అంశాలపై సంబంధిత అధికారులకు అబ్జర్వర్ సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సజావుగా నిర్వహించడానికి అన్నివిధాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా స్ట్రాంగ్‌రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు ఉండకూడదని సూచించారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు నోడల్ ఆఫీసర్ మాతృనాయక్ (పీడీ హౌసింగ్), సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

### కంప్యూటర్ ఫ్యాకల్టీ గణేష్‌కు సత్కరించిన దేవసేన



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంగళవారం కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ దేవసేన సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కళాశాల ప్రతినిధులు దేవసేనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కళాశాల కంప్యూటర్ ఫ్యాకల్టీ గణేష్ అందిస్తున్న సేవలకు గాను, అంకితభావాన్ని కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ దేవసేన ప్రత్యేకంగా ప్రశంసిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయాలను వ్యాపారంగా మార్చిన పాలక పార్టీలు

నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ప్రజాసేవ కోసం ఏర్పడిన రాజకీయాలను వ్యాపారంగా మార్చి లబ్ధి పొందడమే ధ్యేయంగా రాజకీయ విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రలోభాలతో పాలక పార్టీలు ప్రజలను ప్రభావితం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం ఎం సి పి ఐ (యు) నర్సంపేట డివిజన్ సమావేశం డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన నర్సంపేట పార్టీ ఆఫీస్ ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నీతిగా నిజాయితీగా ప్రజలకు సేవ చేయాల్సిన పాలక పార్టీలు స్వార్థంతో అధికారం కోసం ఎన్నికల్లో గెలవడానికి విలువలను మరిచి తప్పుడు పద్ధతుల్లో ఓటర్లను ప్రభావితం చేసి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ఈ క్రమంలో ప్రజా సమస్యలు విలయతాండవం చేస్తున్న సమస్యలపై చిత్తశుద్ధిలేని పాలకులు సమస్యలను మరింత పెంచి పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీతికి నిజాయితీకి రాజకీయ విలువలకు నిలువుటద్దంగా నిలిచిన అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ లాంటి త్యాగదనుల ఆశలు ఆశయాలకు భిన్నంగా పాలక పార్టీలు వ్యవహరించడం దారుణం అన్నారు. అందుకని ప్రజలకు కావలసిన కనీస అవసరాలు తీర్చడానికి పోరాడడానికి ఎర్రజెండా నిత్యం పరితపిస్తుందని దోపిడీ పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతుందని ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధైర్యంగా నిలబడుతుందని ఈ క్రమంలో ప్రజా సమస్యలను ఎజెండాగా చేసుకుని రాజకీయ విలువలను కాపాడడానికి ఎంసిపిఐ(యు) నిరంతరం ప్రయత్నిస్తుందని అందుకోసమే మున్సిపల్ ఎన్నికల్లో ఐదు వార్డుల్లో పోటీ చేస్తున్నట్లు ప్రజలు ఆదరించి గెలిపించాలని ఆ దిశలో కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాయబ్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబూరావు, వంగల రాఘసుధ, డివిజన్ నాయకులు కలకొట్ల యాదగిరి దామ సాంబయ్య, మహమ్మద్ అలీసాబ్, కర్నే సాంబయ్య, చెక్క వెంకటయ్య, ఏఐసిటియు జిల్లా కోశాధికారి మాశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు హామీలతో మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



నర్సంపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం నర్సంపేట పట్టణ బిజెపి కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, మహిళా ఓటర్లు బిజెపికి అండగా నిలవాలని కోరారు. విశ్వ గురువు భారత ప్రధాని నరేంద్ర మోడీ మహిళా సాధికారత అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారని మహిళా మోర్చా నాయకురాలు కొప్పిరాల శైలశ్రీ కొనియాడారు. అదేవిధంగా మహిళల కోసం పార్లమెంటు మరియు రాష్ట్ర అసెంబ్లీలలో 33 సీట్ల రిజర్వేషన్ కల్పించే ఖినారీ శక్తి వందన్ అధినియంఖి, 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చే లక్ష్యంగా లఖ్పతి దీదీ పథకాన్ని, ఉచిత గ్యాస్ కనెక్షన్ల ద్వారా పొగ లేని వంటిల్లు, ఉజ్వల యోజన, బేటీ బచావోబేటీ పడావో, ముద్రా యోజన వంటి మహిళా సంక్షేమ పథకాలను బిజెపి కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళలు కేవలం కార్యకర్తలుగానే కాకుండా నిర్ణయాధికారాల్లో భాగస్వాములు కావాలని, స్థానిక సమస్యలపై పోరాడి నాయకులుగా ఎదగాలని శైలశ్రీ పిలుపునిస్తున్నారు. నర్సంపేట మున్సిపాలిటీలో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు బండి సుజాత, మార్త ఉషారాణి, సూత్రపు సరిత, మార్త సంధ్యారాణి మరియు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభ్యర్థులను ప్రకటించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 30 వార్డులలో పోటీ చేయనున్న కౌన్సిలర్ అభ్యర్థుల జాబితాను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలన సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని సమర్ధవంతమైన అభ్యర్థులను ఎంపిక చేసి పోటీలో నిలపడం జరిగిందన్నారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి అభ్యర్థులు కొన్ని వార్డులలో ఉపసంహరణ చేసుకోవడం జరిగిందన్నారు. అభ్యర్థుల విజయవం కోసం పార్టీ నాయకులు కృషి చేసి గెలిపించాలన్నారు. 30 వార్డులలో అభ్యర్థుల జాబితా ఈ క్రింది విధంగా ఉంది. ఒకటవ వార్డు కొత్తకొండ మేఘన శ్యామ్‌రాజ్, రెండవ వార్డు కంపెల్లి వీణ విజేందర్‌రెడ్డి, 3వ వార్డు ముత్తినేని వెంకన్న, 4వ వార్డు బీరం భరత్, 5వ వార్డు పొన్నాల మనీష ప్రకాష్, 6వ వార్డు పున్నం నర్సింహారెడ్డి, 7వ వార్డు గండెం నరేందర్, 8వ వార్డు కందుకూరి రజిత, 9వ వార్డు బండి ప్రవళిక, 10వ వార్డు చింతల సాంబరెడ్డి, 11వ వార్డు చీకటి స్వరూప ఒదయ్య, 12వ వార్డు ఇస్లావత్ రమ, 13వ వార్డు భూక్య మాతృరాథోడ్, 14వ వార్డు గుజ్జుల భవాణి, 15వ వార్డు ఏపూరి శ్రీనివాస్‌రెడ్డి, 16వ వార్డు అజ్మీర మేగ్యా, 17వ వార్డు సలావుద్ది అయూబ్‌ఖాన్, 18వార్డు లక్కార్సు రజిత, 19వ వార్డు ఎలకంటి విజయ్‌కుమార్, 20వ వార్డు శ్రీరామోజు రోజారాణి, 21వ వార్డు ఓర్సు అంజలి, 22వ వార్డు బాణాల ప్రసన్నకుమారి, 23వ వార్డు వేల్పుల శ్రీలత, 24వ వార్డు బత్తిని రాజేందర్, 25వ వార్డు పెండెం శ్రీలక్ష్మిరామానంద్, 26వ వార్డు గాజుల విమల, 27వ వార్డు ములుకల వినోద, 28వ వార్డు చిలువేరు రజిని భారతి, 29 వార్డు వేముల సంధ్య, 30 మాదాసి రవి వీరందరి తరుపున ఎన్నికల అధికారులకు బిఫారాలు అందజేసినట్లు తెలిపారు.

# అక్కల్‌చెడ కళాకారుడికి అరుదైన అవకాశం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన యువ కళాకారుడు రాజేందర్‌కు అరుదైన అవకాశం లభించింది. హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ పక్కన పూలే అంబేద్కర్ సెంటర్ ఫర్ ఫిలాసఫీ ప్రాంగణంలో జరిగే కొత్తతరం కవుల మిలన్ కు కవి గాయకుడు పడిదం రాజేందర్ ఎంపికయ్యారు. ఈనెల 7,8 నజరిగే ఈ వర్క్ షాప్‌కు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 40 మంది కవులు ఎంపిక కాగా అందులో రాజేందర్ ఉండడంతో కుటుంబ సభ్యులు మిత్రు లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ సమాజ మార్పు కోసం బహుజన సిద్ధాంతంకై నాకలంలోని సిరా అనునిత్యం నిజాయితీగా పనిచేస్తుందన్నారు. పాటలు, కథలు, కవితలు, వ్యాసాల రూపంలో సమాజాన్ని చైతన్యం చేస్తామన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్, జిలుకర శ్రీనివాస్, కవయిత్రి మెర్సీ మార్గరెట్, స్కైబాబా, పేర్ల రాము, హాథిరాం సభావట్, కవి యాకుబ్, తగుళ్ల గోపాల్, జి లక్ష్మినారాయణ సంఘీశెట్టి శ్రీనివాస్ జూపాక సుభద్ర బండారి రాజ్ కుమార్ తదితరులు హాజరుకానున్నారు.




## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన దాత



నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

వినియోగ దారుల సమాచార కేంద్రము అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జీ కె,గణిత పుస్తకాలు, పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు. నర్సంపేట పట్టణంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత అధ్యక్షతన గణిత, జనరల్ నాలెడ్జి పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గిరగానీ సుదర్శన్ గౌడ్, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, ఏఎస్ఆర్ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్, బోయిన వెంకట స్వామి, నాగిల్లి సారంగం, మొగిలిచర్ల రాము పాల్గొని మాట్లాడుతూ ఈ సమాజంలో ప్రతిభ గల విద్యార్థులు అన్ని రంగాలలోని వారికి ప్రతిభ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రోత్సాహం కల్పిస్తూ వెలికి తీసి ప్రతిభను విజయవంతం చేయడానికి అన్ని విధాలా సహకరిస్తామని గతంలో కూడా ఎంసెట్ వరకు కోచింగ్ సెంటర్లు ఉచితంగా పెట్టి స్టేట్ ర్యాంకులు సాధించామని అట్లే రైతులకు పిల్లలకు వినియోదాలకు గత 30 సంవత్సరాల నుండి ఎన్నో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి అన్ని రంగాల్లో ప్రజలను చైతన్యవంతులుగా తీర్చి దిద్దామన్నారు. ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రతిభావంతులైన క్రీడాకారులు





చెన్నారావుపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉంటారని మండల స్పెషల్ ఆఫీసర్ డా.బాలకృష్ణ అన్నారు. ఉప్పరపల్లి, చెన్నారావుపేట, పాపయ్యపేట, జల్లి, అమీనాబాద్ క్లస్టర్లను కలిపి మండల స్థాయి సీఎం కప్పు క్రీడా పోటీలు స్థానిక సిద్దార్థ గురుకులంలో మంగళవారం ఏర్పాటు చేశారు. క్రీడలను ప్రారంభించిన అనంతరం స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. పోటీతత్వాన్ని అలవర్చుకుంటే మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసమే కాకుండా ఐక్యమత్యానికి నిదర్శనంగా ఉంటాయన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అబీద్‌అలీ, ఎంపిడివో వెంకటసాయిశివానంద్, ఎంఈవో బైరి సరళ, వ్యాయామ ఉపాధ్యాయులు వీరగోని స్వప్న, బిక్షపతి, మంజుల, నర్సింహరాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంపరిపాలన దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంళవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించడం ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే డీఈవోగా నాగరాజు, హెచ్ఎంగా ఆర్.కీర్తన, ఎంఈవోగా మధు, నిషలు వ్యవహరించారు. అనంతరం చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులంతా తమ యొక్క అనుభవాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తేజావత్ జయ, జడ్జిలుగా గజవెల్లి సుందర్, వర్దెల్లి సతీష్‌కుమార్‌లు వ్యవహరించారు.

# అధైర్య పడొద్దు.. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

**మాజీ ఎమ్మెల్యే గండ్ర**

**వెంకట రమణారెడ్డి**

**భూపాలపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్ టికెట్ ఆశించినప్పటికీ పరిస్థితుల దృష్ట్యా టికెట్ రాని ఆశావాహులు అధైర్యపడవద్దని, భవిష్యత్తులో అందరికీ అండగా ఉంటానని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి భరోసా ఇచ్చారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి బండ ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించి, బీ-ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ఆశించిన ప్రతి ఒక్కరికి టికెట్ రావడం సాధ్యం కాదని, సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ విధానంలో అభ్యర్థులను ఎంపిక చేశామని తెలిపారు. టికెట్ రాని వారికి భవిష్యత్తులో పార్టీ నిర్మాణంలో, నామినేటెడ్ పదవుల్లో సముచిత



స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ నిర్మాణ సంస్థాగత ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఒక తల్లి బిడ్డలాంటిదని, అంతర్గత విభేదాలు పక్కనపెట్టి ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీయేనని, బీసీలకు 52 శాతం టికెట్లు ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బీసీల వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. ఆత్మగౌరవ భవనాలకు టిఆర్ఎస్ ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు. భూపాలపల్లిలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకుని గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలకు భూములు కేటాయించి రూ.100 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. పార్టీ శ్రేణులతో చర్చించి, సర్వేల ఆధారంగానే అభ్యర్థులను ప్రకటించామని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రైతుబంధు విషయంలో రైతులను మోసం చేసిందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలో ఇప్పటికే రెండు సార్లు గెలిచామని, మూడోసారి కూడా హ్యాట్రిక్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, కాంగ్రెస్ పాలనపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. భూపాలపల్లి సమగ్ర అభివృద్ధికి పాటుపడిన బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, బీఆర్ఎస్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 7వ వార్డు అభ్యర్థికి బి ఫాం అందజేసిన బిఆర్ఎస్

**భూపాలపల్లి, ఫిబ్రవరి03, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో 7వ వార్డు నుండి బిఆర్ఎస్ తరపున పోటీలో నిలిచిన రత్నం సుమాంజలి అవినాష్‌రెడ్డికి మంగళవారం ఎన్నికల పరిశీలకులు బండా ప్రకాష్, మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి బిఫాం అందజేశారు. 7వ వార్డులో ఓటర్లు అత్యధిక



మెజార్టీతో కారు గుర్తుకు ఓటు వేసి గెలపించాలని కోరారు. పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధ న్ తదితరు లు పాల్గోన్నారు.

# జోరుగా యాసంగి పనులు ...వరినాట్లు ముమ్మరం

**పత్తి పంటను తొలగించి**

**మొక్కజొన్న సాగు వైపు మొగ్గు**

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాత వార్త:**

వానాకాలం సీజన్ పంటలు ముగియక ముందే యాసంగి సీజన్లో రైతులు పొలంబాట పట్టారు. ఈ సీజన్లో ప్రధానంగా వరి పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. మొక్కజొన్న తో పాటు ఇతర పంటలు ఇప్పటికే సాగు చేశారు. వానాకాలం వరి కోతలు ముగిసిన నేపథ్యంలో యాసంగి సాగులో రైతులు బిజీబిజీగా ఉన్నారు.

**18 వేల ఎకరాల్లో సాగు..**

మండలంలో యాసంగి సీజన్ లో 8వేల ఎకరాల్లో వరి, 8వేల ఎకరాల్లో మొక్కజొన్న మిగతా పం టలను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం మండలంలోని మొగుళ్లపల్లి, రంగాపురం, వేములపల్లి, మొట్లపల్లి, ఇస్సిపేట తదితర గ్రామాల్లో రైతులు, కూలీలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వానాకాలం సీజన్లో చీడ పీడలతో రైతులకు కలిసి రాలేదు. దీంతో చేసిన అప్పులు తీర్చాలనే పట్టుద లతో యాసంగి సాగుపై ఆశలు పెంచుకున్నారు. ముఖ్యంగా బోర్లు, బావులు, చెరువుల కింది రైతు లు వరినాట్లు వేసేందుకు దుక్కులు దున్ని పొలంప నుల్లో బిజీబిజీ అయ్యారు. నీటిపారుదల



సౌకర్యం లేని రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపు తున్నారు. వానాకాలం సీజన్లో వర్షాలతో పంటలు కొట్టుకోపోయాయి. ఆశించిన దిగుబడులు తగ్గ డమే కాకుండా మద్దతు కూడా రాకపోవడంతో అప్పులు రైతుల నడ్డి విరిశాయి. దీంతో యాసింగి సీజన్ లోనైనా పంట దిగుబడి కలిసి వచ్చి అప్పులు తీర్చుకోవాలని రైతులు ఆశపడుతున్నారు. చెరువులు, బావులు, బోరుబావుల్లో నీరు ఉండడం తో రైతులు పత్తి పంట స్థానంలో మొక్కజొన్నవేసేందుకు రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. అప్పులు తెచ్చి పత్తిపంటను సాగు చేయగా ప్రతికూల వా తావరణంతో, వర్షాల కారణంగా పత్తి పంటలు పూ ర్తిగా దెబ్బతిన్నాయి. అప్పులు తీర్చుకునేందుకు ప్ర త్యామ్నయంగా మొక్కజొన్న పంటను వేస్తున్నారు.

**లాభాల బాటలో మొక్కజొన్న రైతులు...**

మొక్కజొన్న సాగులో పంట ఆరంభంలో కత్తెర పురుగు పంటను ఆశిస్తుంది. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును నివారిస్తే మొక్కజొన్న పంటతో అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయాధికారు లు రైతులకు సూచిస్తున్నారు. వానాకాలంలో సాగు చేసిన మొక్కజొన్న రైతులను సైతం వర్షాలు వెం టాడడంతో మక్కలు తడిసి మద్దతు ధర పూర్తిగా పడిపోయాయి. దీంతో తీవ్ర నష్టాలను రైతులు ఎదుర్కొన్నారు. మొక్కజొన్నతో లాభసాటి కలుగు తుందని ఆశతో రైతులు మొక్కజొన్నపై ఆసక్తి కనబరుస్తున్నారు.

**పెట్టుబడి కూడా రాలేదు**

**జి.సారధి, రైతు, మొగుళ్లపల్లి**

యాసంగిలో వ్యవసాయం పనులు ఎక్కువగా ఉన్నాయి. రోజూ పొద్దుగాల చేనుకు పోతాం. పత్తి ఏరడం, అన్ని పనులు మేమే చూసుకోవాలి. వానాకాలంలో వర్గాల కారణంగా వరి పంట కొట్టుకు పోయింది. పెట్టిన పెట్టుబడి వృథా అయింది.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ తౌటం లక్ష్మి**

**చిట్యాల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**



గ్రామంలో నిర్వహించబడుతున్న అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి ్మ అన్నారు. మండల కేంద్రంలోని మూడవ అంగన్ వాడి టీచర్లు భాగ్యమ్మ, అరుణ కేంద్రాలలో మంగళవారం సమావేశాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ తౌటం లక్ష్మి ్మ హాజరై మాట్లాడారు. అంగన్ వాడి టీచర్లు సమయపాలన పాటించాలని అన్నారు. గర్భిణీలకు, బాలింతలకు, కిశోర బాలబాలికలకు సక్రమంగా మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. అనంతరం ఇద్దరు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి, బాలామృతం, చిక్కి ప్యాకెట్స్ పంపిణీ చేశారు. సూపర్వైజర్ జయప్రద, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు, మహిళా శక్తి కోఆర్డినేటర్ లు అనూష, మమత , 30 మంది మహిళలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఫలితాలే.. మున్సిపల్ ఎన్నికల్లోనూ రిపీట్

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త**

పంచాయతీ ఎన్నికల ఫలితాలే.. మున్సిపల్ ఎన్నికల్లోనూ రిపీట్ అవుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16, 17 !! 29 రాంనగర్, సుభాష్ కాలనీ న్యూ సుభాష్ కాలనీ లల్లో సీపీఐ మరియు సీపీఐ(యం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ముఖ్య నాయకులు మరియు ఆయా వార్డుల ఎన్నికల ఇంచార్జీ లతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులల్లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం నిరంతరం కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



# సిపిఐ గొంతు కోసిన కాంగ్రెస్

**-కాంగ్రెస్ తీరు పట్ల సిపిఐ నాయకుల మండిపాటు**

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కలసి పోరాడుదామని అనుకున్న సిపిఐ పార్టీకి కాంగ్రెస్ పార్టీ మొండిచెయి చూపిందని, తీరా చివరి దశలో తమకు సీట్లు కేటాయించకుండా సిపిఐ పార్టీని నమ్మించి గొంతు కోసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ కేంద్రం వద్ద సిపిఐ నాయకులు ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కలసి రావాలని తగినన్ని సీట్లు కేటాయిస్తామని చెప్పి



సిపిఐ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులతో నామినేషన్లు వేయించారని ఈ పరిణామం తమను తీవ్రంగా కలచివేసిందని ఎమ్మెల్యే, డీసీసీ తీరు పట్ల తీవ్రంగా మండిపడ్డారు. ఫిబ్రవరి నెలలో పలు దఫాలుగా చర్చలు జరిపి పొత్తుల్లో భాగంగా సీట్లు కేటాయిస్తామని చెప్పారని ఇటీవల మానుకోటకు వచ్చిన ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ సాక్షాత్తు తమకు హామి ఇచ్చారని కలసి రావాలని చెప్పారన్నారు. మంత్రి మాటలను లెక్కచేయకుండా డీసీసీ అధ్యక్షురాలు, ఎమ్మెల్యే ఇద్దరు కలసి సిపిఐతో పొత్తు లేదని సిపిఐ పార్టీ గొంతు కోశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి రాజకీయ నాయకులు ఉంటే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉండదన్నారు. మానుకోటలోని 36వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికై ప్రచారం చేస్తామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మానుకోట ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తమ తదుపరి కార్యాచరణ నేడు ప్రకటిస్తామన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు అజయ్‌సారథి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బాధిత కుటుంబానికి అండగా నామాలపాడు సర్పంచ్

బయ్యారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



మండలంలోని నామాలపాడు గ్రామపంచాయతీ రావికుంట గ్రామానికి చెందిన దొంతరబోయిన మల్లయ్య భార్య యాకమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ వర్స దీపప్రకాష్ దొర మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని మనోధైర్యం కల్పించి 50కేజీల బియ్యం, 2000 ఆర్థికసాయం అందజేశారు. దొంతరబోయిన నాగరాజు, వార్డు సభ్యులు గొగ్గల రామకృష్ణ, చీమల కృష్ణ, గుండా సుమలత, సుధాకర్, నందిని, వీరభద్రం, ఇర్ప మమత, రాజేష్, రామ్మూర్తి, యర్రయ్య, పరమేష్, వెంకటేష్, వేణు, సంపత్, రాజు, సమ్మయ్య, భాస్కర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం పిహెచ్‌సిలో ఘనంగా ఆశా డే

బయ్యారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:




మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యాధికారి రవిరాథోడ్ ఆదేశాల మేరకు వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ఆశా డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం అధికారి సారంగం హాజరై మాట్లాడుతూ ఈ నెల ముఖ్య ఉద్దేశ్యం ఇన్స్టిట్యూషనల్ డెలివరీలను పెంపొందించడం, మాతృ మరణాలను తగ్గించడం అని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు మొదటి, రెండవ పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారుల ద్వారా చేయించాలని, మూడవ, నాల్గవ పరీక్షలను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో స్త్రీ వైద్య నిపుణులచే చేయించుకోవాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్ల వలన కలిగే నష్టాలను వివరిస్తూ సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. కీటకజన్య వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, ఫైలేరియా నివారణకు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలన్నారు. అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ కోసం 30సంవత్సరాల పైబడిన వారందరికి పరీక్షలు నిర్వహించి అభా కార్డులో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియంహెచ్‌వో డాక్టర్ సుధీర్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్, కె.వి రాజు, స్వామి, డిపిఓ నిలోహన, కృష్ణ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ అందజేత

గార్ల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

మండలంలోని పుల్లూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2004-2005కు చెందిన పదొవ తరగతి పూర్వ విద్యార్థుల బ్యాచ్ రూ.14వేలు విలువ చేసే ప్యూరిఫైడ్ వాటర్ మిషన్‌ను పాఠశాల హెచ్.ఎం సురేష్‌బాబుకు మంగళవారం అందజేశారు. చిన్నతనంలో చదివిన పాఠశాలకు సహాయం చేయాలనే సంకల్పం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంచినీటిని అందించాలనే లక్ష్యంతో సహకారం అందించినట్లు తెలిపారు. రాంబాబు, రమేష్, దేవేందర్, జయరాజు, రోజారాణి, హరి, నగేష్, తావురియా, షంషీర్, డేవిడ్ రాజ్, పూర్వ విద్యార్థులు ఉన్నారు.



## 14లక్షలకు టికెట్ అమ్ముకున్నారు

**-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షురాలి పై**

**-సంచలన ఆరోపణలు చేసిన మాజి వార్డు కౌన్సిలర్ వెంకన్న**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల వేల మానుకోటలో రాజకీయం రసవత్తరంగా సాగుతుంది. మున్సిపల్ టికెట్ల పంపకంలో ఒకరిపై ఒకరి ఆరోపణలు మిన్నంటుతున్న నేపథ్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు కౌన్సిల్ దండెబోయిన వెంకన్న ఏకంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ, ఎమ్మెల్యేపై సంచలన ఆరోపణలు చేశారు. దండెబోయిన వెంకన్న చేసిన ఆరోపణల ప్రకారం తనను 13వ వార్డులో నామినేషన్ దాఖలు చేసుకోవాలని డీసీసీ అధ్యక్షురాలు చెప్పగా నామినేషన్ వేశానని తీరా కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని మరో వ్యక్తికి బీఫామ్ ఇవ్వడం బాధాకరం అన్నారు. గతంలో ఎంపిటిసి, వార్డు కౌన్సిలర్‌గా బాధ్యతలు నిర్వహించానని పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో పార్టీని అంటిపెట్టుకొని అహర్నిశలు కృషిచేశానని తాను చేసిన సేవలను కనీసం గుర్తించకుండా మరో వ్యక్తి వద్ద రూ.14లక్షలు డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే తీసుకొని 13వ వార్డులో బీఫామ్ ఇచ్చారని సంచలన ఆరోపణలు చేస్తూ ఇది ఎంతవరకు సమంజసం అని ఎమ్మెల్యే, డీసీసీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకపడ్డాడు. ఇట్టి విషయాన్ని రాష్ట్ర అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కాంగ్రెస్ రెబల్‌గా 13వ వార్డులో నిలబడి గెలిచి తన విజయాన్ని కాంగ్రెస్ పార్టీకి అంకితం చేస్తానన్నారు.

## సార్వత్రిక సమ్మె ముందస్తు నోటీస్ అందజేత

గార్ల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికరంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరుగనున్న సమ్మెలో ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ కోరారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా మండలంలోని ముల్కనూర్ పిహెచ్‌సి హాస్పిటల్ ఎదుట మంగళవారం ఆశా వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి వైద్యాధికారి శివకుమార్‌కు ముందస్తు నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం 18వేలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు తక్షణమే చెల్లించి ఆశాలపై పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఆశలకు ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. రమాదేవి, ఉమాదేవి, నమ్మి, సుజాత, ఆశకుమారి, సత్యవతి, కౌసల్య, జ్యోతి, పుష్ప, మంగతాయి, శాంత, నిరోషా, భద్రమ్మ, అరుణ, వీరమ్మ, నాగరత్నం, దేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.



## పది పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

గార్ల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



రాబోయే పదోవతరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న అన్నారు. మంగళవారం స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రేరణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కందరాలు లేకుండా వ్యాయామం చేస్తే ఎలా ఉంటుందో లక్ష్యం లేకుండా అభ్యసించిన విద్య అలాగే ఉంటుందన్నారు. అనంతరం 12మంది బాలికలకు సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన క్రీడా దుస్తులను భూక్య హరినాయక్‌తో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాచర్ల సుందర్‌కుమార్ ఆధ్వర్యంలో గంగావత్ వెంకన్నను ఘనంగా సత్కరించారు. ఎల్ల అప్పయ్య, సురేందర్ రెడ్డి, వెంకటరెడ్డి, అబ్దుల్ ఖాదీర్, మంజుల, బాల్య, రజని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపిడిఓ

బయ్యారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



బయ్యారం మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీఓ దీపిక ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వాసం నాగేశ్వరరావు, బయ్యారం మండల అధ్యక్షుడు గీతపల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శి వట్టం వెంకటనారాయణ, జిల్లా కార్యదర్శి కుంజ లక్ష్మీనారాయణ, రవీందర్, రవికుమార్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యార్థులకు అండగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్

*ఇనుగుర్తి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన పదవ తరగతి విద్యార్థుల కోసం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఒక అద్భుతమైన నగదు బహుమతుల పథకాన్ని ప్రకటించింది. మిషన్ 10త్ క్లాస్ చదువుకో తెలంగాణ కార్యక్రమంలో భాగంగా మొత్తం రూ. 2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నట్లు సంస్థ మహబూబాబాద్ జిల్లా మేనేజర్ శరత్ తెలిపారు. మంగళవారం




ఇనుగుర్తి మండలంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పథకానికి సంబంధించిన పోస్టర్‌ను స్థానిక నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవిష్కరించారు. 2026 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాసే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరూ ఈ పోటీకి అర్హులని నిర్వాహకులు వెల్లడించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, శ్రీరామ్ లైఫ్ మహబూబాబాద్ జిల్లా మేనేజర్ శరత్ లు మాట్లాడుతూ.. నిరుపేద, ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో (2026) పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులందరూ దీనికి అర్హులని పేర్కొన్నాడు. రాష్ట్ర స్థాయి మొదటి స్థానానికి రూ. 5 లక్షలు, రెండో స్థానానికి రూ.3లక్షలు జిల్లా స్థాయి ప్రతి జిల్లా టాపర్‌కు రూ. 2 లక్షలు, నియోజకవర్గ స్థాయి: 119 నియోజకవర్గాల టాపర్లకు ఒక్కొక్కరికి రూ. 1 లక్ష .మండల స్థాయి: 612 మండలాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ. 10 వేలు చొప్పున బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. నిరుపేద విధ్యార్తులకు ఇది సువర్ణావకాశమని, వినియోగించుకుని ప్రతిభ చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రదానోపాద్యాయులు అమ్మ యాకయ్య, చీన్య తండ సర్పంచ్ జాటోత్ హరిచంద్, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, బొబ్

## మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే లక్ష్యం

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

*తొర్రూర్, ఫిబ్రవరి 3,ప్రభాతవార్త*

మున్సిపాలిటీ అభివృద్ధి చేయడమే లక్ష ్యంగా పనిచేస్తున్నామని పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడేది కాంగ్రెస్ పార్టీ అని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు మంగళవారం పట్టణ పరిధిలోని 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొమ్మనబోయిన సుజాత వెంకన్న ని గెలిపించాలని కోరుతూ వి ఇంటింటి కి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటిని సందర్శించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తైన చేతి గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి బొమ్మనబోయిన సుజాత వెంకన్న ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి పనిచేస్తుందని అన్నారు. మహిళల సంక్షేమం, వార్డు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. సుజాత వెంకన్న ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలని, ఆమెను గెలిపిస్తే 15వ వార్డులో మౌలిక వసతులు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తారని భరోసా ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## ఉపాధి పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం దారుణం

**-ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్**

**-తొలగింపుకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణుల భారీ ధర్నా**

మల్హార్‌రావు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకాన్ని రద్దు పరిచి ఉపాది హామీ పేరు మార్చి విబి జి రామ్ జి చట్టాన్ని తీసుకు వచ్చిందని ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..విబి జి రామ్ జి వద్దు అనే స్లోగన్‌తో నినాదాలు చేశారు. కొత్త చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 2005లో మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని ఎంతో ఆదర్శంగా తయారు చేసిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ హయాంలో నిరుపేదలకు హక్కులు కల్పిస్తూ దానిని పథకంగా అమలుపరచడం జరిగిందని తెలిపారు. ఉపాధి పని కోరే ప్రతి కుటుంబానికి వంద రోజులు గ్యారంటీ పని కల్పిస్తూ చట్టబద్ధత చేశారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు చేసిన గొప్ప పథకాన్ని పేరు మార్చి కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ యత్నించడం హేయమైన చర్య అని ఖండించారు. మండల పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు, కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, నాయకులు కుంభం రమేష్ రెడ్డి, జంపయ్య, జిల్లా యూత్ నాయకులు మండల రాహుల్, సర్పంచ్‌లు జంగిడి శ్రీనివాస్, బండి స్వామి, గడ్డం క్రాంతి, బండారి నర్సింగం, బొమ్మ రజీత, తాడిచెర్ల ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, తిర్రి అశోక్ గౌడ్, తాటికొండ కేశవచారి, కేసారపు చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌పై రైతులకు అవగాహన సదస్సు

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:



మహబూబాబాద్ పట్టణంలోని రైతువేధికలో మంగళవారం రైతులకు యూరియా యాప్‌పై డివిజన్ ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూరియా బస్తాలు సరిపడా ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతులు తమ ఇంటి వద్ద నుండే యూరియా బస్తాలు బుక్ చేసుకోవచ్చని, రైతువేధిక వద్ద, సొసైటి వద్ద వేచి చూడాల్సిన అవసరం లేదన్నారు. అలాగే నానో యూరియా, నానో డిఎపి, నానో జింక్ తదితర ఇనియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వరి, మొక్కజొన్న, మిరపలో తీసుకునే సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో తిరుపతిరెడ్డి, ఏఈవోలు పూజిత, పున్నమి, సాయిప్రకాష్, రంజిత్ కుమార్, బాలాజీ రైతులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సీఎం కప్ పోటీలు ఘనంగా ముగింపు

పలిమెల, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త

పలిమెల మండలంలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలను ఎంపీడీఓ సాయి పవన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కబడ్డీ పోటీల్లో పలిమెల జట్టు ప్రథమ స్థానం సాధించగా, పంకెన జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. వాలీబాల్ సీనియర్స్ విభాగంలో పలిమెల జట్టు విజేతగా నిలవగా, సర్వాయిపేట జట్టు రెండో స్థానం పొందింది. అలాగే వాలీబాల్ జూనియర్స్ విభాగంలో పంకెన జట్టు ప్రథమ స్థానం, పలిమెల జట్టు ద్వితీయ స్థానం సాధించాయి. పోటీలు ముగిసిన అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి, పంకెన సర్పంచ్ పాగె వైకుంఠం హాజరై విజేతలను అభినందించారు. మండల పరిషత్ జూనియర్ సహాయకులు సురేందర్, పీఈటీలు కల్లురి శేఖర్, కుమ్మరి వినోద్, కుమ్మరి హన్మంత్, మేడిగడ్డ తిరుపతి పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఎంపిడిఓ రాధికను మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ సర్పంచ్ లు

*నర్సింహులపేట,ఫిబ్రవరి 03 ప్రభాతవార్త ..*



నర్సింహులపేట ఎంపీడీవో రాధికను కౌసల్యదేవిపల్లి గ్రామ సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, వంతడపల గ్రామ సర్పంచ్ బాలు నాయక్ లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధిక మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేసి ప్రజల మన్నలను పొందాలని సూచించారు.

## ప్రశాంతంగా ముగిసిన అధ్యాయనోత్సవ బ్రహ్మోత్సవాలు

*నర్సింహులపేట,ఫిబ్రవరి0 3 ప్రభాతవార్త*



నర్సింహులపేట మండలం జయపురం గ్రామంలో శ్రీ సీతారామ, వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా.. చివరి రోజు మంగళవారం మహా పూర్ణాహుతి, చక్ర స్నానం, పుష్పయాగం, తీర్థ ప్రసాద గోష్టితో బ్రహ్మోత్సవాలు ముగిశాయని సహకరించిన దాతలందరికీ ప్రత్యేక ధన్యవాదాలని ఆలయ చైర్మన్ నెలకుర్తి అశోక్ రెడ్డి, కమిటీ సభ్యులు తెలిపారు.

## ఎన్నికల విధుల్లో అలసత్వం వహించవద్దు

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై రాహుల్ శర్మ పరిశీలన**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ క్రీడా మైదానంలోని మినీ ఫంక్షన్ హాల్‌ను, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్ల కోసం గదులను కలెక్టర్ పరిశీలించారు. అంబేద్కర్ స్టేడియంలో టెంట్లు ఏర్పాటు చేసి, వార్డు వారిగా డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లు ఏర్పాటు చేసి ఎన్నికల సామగ్రి సమగ్రంగా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరిచేందుకు స్టేడియంలోని గదులలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్‌లో గాలి, వెలుతురు లేకుండా కిటికీలు, వెంటిలేటర్లను పూర్తిగా మూసివేయాలని సూచించారు. అలాగే స్ట్రాంగ్ రూమ్ లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటల నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం మినీ ఫంక్షన్ హాల్‌లో వార్డు వారిగా కౌంటర్లు ఏర్పాటు చేసి, బ్యారికేడింగ్ చేయాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ సిబ్బందికి త్రాగునీరు, విద్యుత్ సరఫరా, టెంట్ల ఏర్పాటు చేయడంతో పాటు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, ఆర్డిఓ హరి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోన, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇళ్లలో వసతులను వేగవంతం చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-డబుల్ బెడ్‌రూం ఇండ్లపై జిల్లా కలెక్టర్ ఫోకస్**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లాలోని 2 బీహెచ్‌కే గృహ సముదాయాల్లో లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ (పీఆర్), రోడ్లు భవనాలు, గిరిజన ఇంజినీరింగ్, మిషన్ భగీరథ, విద్యుత్తు శాఖల అధికారులతో మౌలిక సదుపాయాలు కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..2 బీహెచ్‌కే కాలనీల్లో అంతర్గత రహదారులు, త్రాగునీటి సరఫరా,



డ్రైనేజీ, విద్యుత్ సదుపాయాలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం జరగకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి శాఖ తమ పరిధిలోని పనులను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న పనులపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి తదుపరి సమావేశంలో సమర్పించాలని, సమస్యలు ఉన్న చోట తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి ఈఈ రమేష్, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పోరులో 58 మంది

*కేసముద్రం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త*

కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల్లో 58 మంది అభ్యర్థులు తుదిబరిలో నిలిచారు. మంగళవారం వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండడంతో నామినేషన్ వేసిన 121 మంది అభ్యర్థులలో 63 మంది తమ నామినేషన్ లను ఉపసంహరించుకోవడంతో చివరికి 16 వార్డులకు కలిపి 58 మంది అభ్యర్థులు తుది పోరులో నిలిచారు. కాంగ్రెస్ నుండి 16 మంది, బిఆర్ఎస్ నుండి 16 మంది, బిజెపి నుండి 16 మంది, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, డిఎస్పి నుండి ఒక్కరు, స్వతంత్రులు 7 మంది బరిలో నిలిచారు. నేటి నుండి అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు. ఫిబ్రవరి 11న ఎన్నికలు

## సీపీఓ బాబూరావుకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



సీపీఓ బాబూరావుకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశంబుధవారం ఐడిఓసి కార్యాలయంలో జనవరి 31వ తేదీన పదవీ విరమణ చేసిన ముఖ్య ప్రణాళిక అధికారి బాబూరావు పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. బాబూరావు తన 37 సంవత్సరాల సుదీర్ఘ సేవా కాలంలో విధులలో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో నిర్వహించి శాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారని ప్రశంసించారు. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతాయుతంగా ప్రణాళిక విభాగానికి విశేష సేవలు అందించారని తెలిపారు. విదుల నిర్వహణలో ఆయన చూపిన అంకితభావం ప్రతి ఉద్యోగికి ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది సేవల ముగింపు కాదని, అనుభవంతో సమాజానికి మరింత దోహదపడే కొత్త అవకాశాలకు ఆరంభమని ఆయన అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా జనవరి 31న పదవి విరమణ చేసిన బాబూరావు 37 సంవత్సరాలు ప్రణాళిక విభాగంలో సుదీర్ఘ కాలం సేవలందించారని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు పాల్గొని బాబూరావును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, టిజిఓ గౌరవ అధ్యక్షులు మహమ్మద్ సంధాని, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఓ సంఘం అధ్యక్షులు భాస్కర్, టిఎన్జీఓ అధ్యక్షులు బూర రవికుమార్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం అధ్యక్షులు శంకరయ్య తదితరులు పాల్గొని పదవీ విరమణ చేసిన అధికారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఈనెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా కొడవటంచ ఆలయాన్ని సందర్శించి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించనున్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కొడవటంచ ఆలయంలో జరుగుతున్న నిర్మాణ పనులు, హెలిప్యాడ్, రోడ్డు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం భూపాలపల్లి పట్టణంలోని మంజూరు నగర్‌లో ఏర్పాటు చేయనున్న సభా ప్రాంగణ స్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## ఇంటింటి ప్రచారంలో ముందున్న తిరుపతి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 03, ప్రభాతవార్త**



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులో టిఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న గృదంగి తిరుపతి ప్రచా రంలో దూసుకుపోతున్నారు. 18 వ వార్డులో మద్దతుదారులు పార్టీ నాయకులు కార్యకర్తలు కలసి తిరుపతి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. వార్డు పరిధిలోని పలు వాడలలో అధిక సంఖ్యలో మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు. తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తిరుపతి హామీ ఇస్తూ గెలిపించాలని కోరుతున్నారు.




## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు నివాళులు

*గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

నిజామాబాద్ జిల్లాలో గంజాయి స్మగ్లర్ల దాడిలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కు గూడూరు ఎక్సైజ్



అధికారులు, సిబ్బంది నివాళులర్పించారు. ఈ మేరకు ఎక్సైజ్ సీఐ బిక్షపతి ఆధ్వర్యంలో మంగళవారం ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సౌమ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. సీఐ బిక్షపతి మాట్లాడుతూ విధుల పట్ల అపారమైన అంకితభావంతో పని చేసిన సౌమ్య త్యాగం ప్రతి ఎక్సైజ్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. అలాగే గంజాయి స్మగ్లింగ్‌పై ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా మరింత అప్రమత్తతతో విధులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గిరిజన జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో కూడా సౌమ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మహాశివరాత్రికి ముస్తాబవుతున్న శివాలయం

*గూడూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త*

మహాశివరాత్రి పర్వదిన వేడుకల కొరకు గూడూరులోని సనాతన శివాలయం ముస్తాబవుతున్నది. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన



అత్యంత ఘనంగా ఈ ఆలయంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆరోజు ఉదయం నుండి అభిషేకాలు హోమాలు అర్చనలు నిర్వహిస్తారు. అదే రాత్రి ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. కాగా ఈనెల 15న మహాశివరాత్రి పర్వదినం ఉన్న నేపథ్యంలో శివాలయాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకకు సిద్ధం చేస్తున్నారు. ఆలయానికి పెయింటింగ్ వేసే పనులతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గతంలో కన్నా ఈసారి మరింత వైభవంగా మహాశివరాత్రి వేడుకలను నేత్ర పర్వంగా నిర్వహించి భక్తులను అలరించేందుకు అవసరమైన ఏర్పాట్ల వైపు ఆలయ కమిటీ దృష్టి సారించింది.

## కుష్టు నిర్మూలనపై అవగాహన

**భూపాలపల్లి, ఫిబ్రవరి03, ప్రభాతవార్త**

సింగరేణి ఉన్నత పాఠశాలలో మంగళవారం కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ కుష్టు నిర్మూలన అవగాహన వారోత్సవాలను పురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖ వారు



అవగాహన కల్పిం చారు. ఏఎన్ఎం సాయిసుధ, ఆశా వర్కర్ పి కుమారి, హెచ్ఎం ఝాన్సి రాణి, ఉపాధ్యాయులు నాంచారయ్య పాల్గొన్నారు.

# కల్తీ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

-ఆహార కల్తీపై ఉక్కుపాదం మోపాలి...
-హాస్టళ్లు, హోటళ్లపై నిరంతర తనిఖీలు చేపట్టాలి..
-ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడితే చర్యలు తప్పవు
-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లాలో ఆహార కల్తీని కట్టడి చేసి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఆహార తనిఖీ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, వైద్య, విద్యా, పంచాయతి రాజ్, సంక్షేమ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆహార భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..విద్యా సంస్థలు, వసతి గృహాలు, హోటళ్లు, భోజనశాలలు తదితర ప్రాంతాల్లో




ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టాలని సూచించారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఎక్కడా కల్తీ ఆహారం విక్రయించబడకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తనిఖీల సందర్భంగా తీసిన ఫోటోలను జిల్లా అధికారుల వాట్సప్ గ్రూప్‌లో తప్పనిసరిగా పోస్ట్ చేయాలని, తద్వారా పర్యవేక్షణ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. నమూనాలు సేకరించి పరీక్షి ంచాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం, అన్ని సంక్షేమ వసతి గృహాల్లో మెనూ తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి, ఆర్డీఓ హరికృష్ణ, వైద్యాధికారి డాక్టర్ చల్లా మధుసూదన్, డీఈఓ ముద్రమల్ల రాజేందర్, డిపిఓ శ్రీలత, మహదేవపూర్ సీడీపీఓ ఆర్.రాధిక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పీఎం సభకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

-భద్రతా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి
-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఈనెల 8వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో(రామప్ప కాలనీ ఎదురుగా) సీఎం సభ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కల్లెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఎస్పి సంకీర్త్‌తో కలిసి 8వ తేదీన చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రామప్ప కాలనీ ఎదురుగా ఉన్న స్థలంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలం, వీఐపీ గ్యాలరీ, ప్రజల కోసం ఏర్పాటు చేయనున్న గ్యాలరీ, పార్కింగ్, రహదారి సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, అగ్నిమాపక ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా, సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ..భద్రతా పరంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఆర్డిఓ హరికృష్ణ, ఆర్అండ్‌బి ఈఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :




దేశంలో యుజిసి తీసుకువచ్చిన సమానత్వ ప్రోత్సాహక కమిటీ నిబంధన అమలుపై సుప్రీంకోర్టు ఇచ్చినస్టేను వెంటనే ఎత్తివేయాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, ఉపాధ్యక్షులు బి. నరసింహరావులు కోరారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో యుజిసి నిబంధనలపై సుప్రీంకోర్టు ఇచ్చిన స్టే ఎత్తివేయాలని కోరుతూ హ్యూమానిటీస్ బిల్డింగ్ నుండి కేయూ పరిపాలన భవనం వరకు ప్లే కార్డ్స్ పట్టుకొని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కాంపాటి పృథ్వి,బి.నరసింహారావులు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలు కుల,మత, ఆర్థిక, లింగ వివక్షతలకు కేంద్రాలుగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వేచ్ఛాయుతమైన చదువులకు, భావ ప్రకటన స్వేచ్ఛకు, ప్రశ్నించే తత్వానికి, ప్రజాస్వామ్య పూరిత వాతావరణంలో విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు అనేక రకాల వివక్షతల నుండి కాస్తో, కూస్తో రక్షణ కల్పించేందుకు యు.జి.సి. సమానత్వ ప్రోత్సాహక కమిటీ నిబంధన అమలుకు పూనుకున్నదని తెలిపారు. కానీ కొంతమంది బిజెపి, ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న అగ్రవర్ణాలు కుట్రపూరితంగా సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యాసంస్థలలో అగ్రవర్ణాలు తమ కుల ,మతోన్మాద దురహంకారపూరిత దాడులను,వివక్షతలను, అణిచివేతలను కొనసాగించే ఉద్దేశంతో "ఈక్వాలిటీ" నిబంధనను అడ్డుకుంటున్నారని తెలిపారు. దేశంలోని విద్యాసంస్థలలో 2019 నుండి 2024 వరకు 118.4 విశ్వవిద్యాలయాల్లో కుల వివక్షతలు పెరిగినట్లు నివేదికలు చెబుతున్నప్పటికి సుప్రీంకోర్టు ఈ విషయాలను పరిగణలలోకి తీసుకోకపోవడం చాలా విచారకరమన్నారు.దేశంలో సామాజిక ,ఆర్థిక, విద్య రంగాల్లో ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాల్లోకి అడుగు పెట్టాలనుకునే దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల పరిస్థితిని మరింత లోతుగా సుప్రీంకోర్టు అధ్యయనం చేసి ఇచ్చిన స్టేను ఉపసంహరించుకోవాలని కోరారు. యు జి సి నిబంధన అమలు పట్ల బిజెపి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ చేశారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి అజయ్, బి. బాలకృష్ణ, వి. కావ్య, నాయకులు గణేష్, నాగరాజు, చందు, లోకేష్, శ్రీకాంత్, సింధు, సుస్మిత, శైలజ, పూజ, తదితరులు పాల్గొన్నారు.

## కేయూ పీజీ మూడోసెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి.మూడవ సెమిస్టర్ పరిక్షలు మంగళవారం మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్య, ప్రశాంతంగా ప్రారంభమైనట్టు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపస్‌లోని కంప్యూటర్ సైన్సు, వివిధ విభాగలను సందర్శించారు, పరిక్షల నియంత్రణ అధికారి వెంట కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.మమత, కంప్యూటర్ సైన్సు విభాగ అధిపతి డాక్టర్ బి.రమ పాల్గొన్నారు.

# మున్సిపల్ బరిలో వీరే

భూపాలపల్లి, ఫిబ్రవరి03, ప్రభాతవార్త

నామినేషన్ల ఉపసంహరణ అనంతరం భూపాలపల్లి మున్సిపల్ బరిలో నిలిచిన అభ్యర్థులను ఆయా పార్టీలు ప్రకటించటం జరిగింది. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో 30 వార్డులుండగా ఈనెల 11న ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రేస్ పార్టీ 25 వార్డులలో, సీపీఐ 05, సీపీఎం 01 వార్డులలో పోటీ చేస్తుండగా, బీఆర్ఎస్ 30 వార్డులలో పోటికి నిలిచింది. బీజేపీ 25 వార్డులలో అభ్యర్థులను పోటికి నిలపటం జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ 05 వార్డులలో పోటీ చేస్తున్నారు.

**కాంగ్రెస్ కూటమి అభ్యర్థులు :** 1వ వార్డులో బౌతు శోభ రాజేష్, 2లో బుర్ర కోమురయ్య గౌడ్, 3లో ఎరవెల్లి జగపతిరావు, 4లో ముంజాల రవీందర్‌గౌడ్, 5లో గంగసరం శ్రీనివాస్ (సీపీఐ), 6లో ఉడుత సరోజన రాయమల్లు, 7లో నూకల భూలక్ష్మి చంద్రమౌళి (సీపీఐ), 8లో సోతుకు రమ సమ్మయ్య, 9లో అప్పం కిషన్‌యాదవ్, 10లో పుల్లూరి మంజుల మాదవరావు, 11లో గురిజాల రవి, 12లో ముత్యాల శ్యాంగౌడ్, 13లో బడితెల వెంకటస్వామి, 14లో మాకోటి శ్వేత ప్రభాకర్, 15లో అంబాల శ్రీనివాస్, 16లో దాట్ల విజయ శ్రీనివాస్, 17లో బీర్తీ కమల మదునయ్య, 18లో మాత సహదేవ్, 19లో కురిమిళ్ల శ్రీనివాస్, 20లో ఇస్లావత్ రాజునాయక్, 21లో ధరావత్ శారద సమ్మయ్య, 22లో నమునూరి ప్రేమలత రాజబాబు, 23లో సిరుప స్వప్న అనిల్, 24లో వేముల జ్యోతి శ్రీకాంత్ (సీపీఐ), 25లో పొనగంటి మొఘన శ్రీనివాస్, 26లో ఓరుగంటి రాధ అయిలయ్య, 27లో ఎర్రం అనూష సతీష్ (సీపీఎం), 28లో సోతుకు ప్రవీణ్‌కుమార్ (సీపీఐ), 29లో పుల్ల మహేష్, 30లో బొడ్డు అశోక్‌లు బరిలో నిలిచారు.

**బిఆర్ఎస్ నుండి అభ్యర్థులు :** 1వ వార్డులో సెగ్గెం వెంకటరాణిసిద్ధూ,2లో కోల రాయమల్లు, 3లో పిల్లలమర్రి నారాయణ, 4లో తాళ్లపల్లి శశికాంత్‌గౌడ్, 5లో కట్ల పూర్ణచందర్, 6లో ఎడ్ల మౌనిక శ్రీనివాస్,7లో రత్నం సుమంజలి అవినాష్‌రెడ్డి, 8లో బెజ్జంకి శ్యామల లక్ష్మయ్య, 9లో పిల్లి వేణు, 10లో గండ్ర శోభా హరీష్‌రెడ్డి, 11లో మోతే రాజు, 12లో బొంతల సతీష్‌కుమార్, 13లో మామిడి కుమార్, 14లో దొంగల స్వరూప ఐలయ్య, 15లో ధార పూలమ్మ పోషయ్య,16లో జ్యోతుల మంజుల వెంకటేశ్వర్లు 17లో బేతోజు వజ్రమణి బిబిచారి, 18లో గ్యాదంగి తిరుపతి, 19లో మాడ హరీష్‌రెడ్డి, 20లో నంగావత్ ప్రభాకర్, 21లో అంగోతు స్వాతి కిరణ్, 22లో బుర్ర రమాదేవి సదానందం, 23లో రాయిశెట్టి పద్మకనకయ్య, 24లో మేకల రజిత మల్లేష్, 25లో రేగుల స్రవంతి రాకేష్, 26లో పటాకుల రమాదేవి శంకర్‌ప్రసాద్, 27లో వాసాల ఈశ్వరమ్మ, 28లో బోగం నరేందర్, 29లో గండ్ర హరీష్ాె ండ్డి, 30లో జక్కం రవికుమార్‌లు బరిలో నిలిచారు.

**బిజేపీ నుండి అభ్యర్థులు :**1వ వార్డులో గోదరి రాణి, 2లో బుర్ర సాయి, 3లో ఊరటి మునేందర్, 4లో కన్నం యుగదీశ్వర్, 5లో గీస సంపత్‌కుమార్, 6లో ఎరుకల రేణుక గణపతి, 7లో బొల్లం దేవి, 9లో కందాటి సంపత్, 10లో బొంత కవిత, 11లో వేశాల హరీష్, 12లో తూటి రాజు, 13లో మారేళ్ల సేనాపతి, 14లో దొంగల లలిత, 15లో దేవూనూరి భాస్కర్, 16లో వట్టెం జ్యోత్స్న, 17లో దొంగల వసంత రాజేందర్, 19లో బట్టు రవీందర్, 20లో బూక్య రాజునాయక్, 21లో అజ్మీర సునిత, 22లో గట్ల పద్మ, 23లో వేముల రవళి, 24లో మీనం కవిత తిరుపతి, 27లో గడ్డం రమణకుమారి పోచయ్య, 28లో అనూష, 29లో బాలక్రిష్ణ బరిలో నిలిచారు. బరిలో నిలిచారు.

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుండి :**10వ వార్డు నుండి అవధూత కవిత, 18వ వార్డులో గాజ వేణుగోపాల్, 22లో కౌటం సౌమ్య, 28లో ఇనుగాల ప్రణయ్‌రాయ్, 29లో మామిడి శ్రీకాంత్‌లు బరిలో నిలిచారు.

## గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఫిబ్రవరి 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన మోలుగూరి మల్లేశం గౌడ్ రోజువారి వృత్తిలో భాగంగా తాడు చెట్టు ఎక్కి దిగుతున్న కమంలో ప్రమాదవషాత్తు మోకు జారీ క్రిందికి పడడం జరిగింది. ఈ ప్రమాదంలో చాతి, నడుము, వెన్నె ముకకు తీవ్ర గాయాలు కావడం జరిగినది.గాయపడిన మల్లేశం గౌడ్ ను హనుమకొండ జిల్లా లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో మంగళవారం చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతు ల రమేష్ గౌడ్, మోకుదెబ్బ జిల్లా నాకులు మదూరి సోమన్న గౌడ్, గడ్డమీది అశ్విన్ గౌడ్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడు తూ ప్రభుత్వం నుండి ఎక్సిగ్రేషియా, బీసీ కార్పొరేషన్ నుండి వచ్చే హాస్పిటల్ ఖర్చుల వివరాలు ప్రభుత్వానికి పంపి మల్లేశం గౌడ్ కు వచ్చే విధంగా చేసి ఆదుకుంటామని మోకు దెబ్బ రమేష్ భరోసా ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ హనుమకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, బొమ్మగాని శ్యామ్ కుమార్ గౌడ్, మోలుగూరి అశోక్ గౌడ్, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరుగొండ లో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మృతి

జనవరి 2హన్మకొండ టౌన్



తెల్లవారుజాము ఊరుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రామన్న స్వర్గస్తులు అయినారు వారి యొక్క భౌతిక కాయానికి పూలమాలవేసి మృతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన కూడా చైర్మన్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనిగాలా వెంకట్రాంరెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి గ్రామ సర్పంచ్ పోలేపాక శ్రీనివాస్ మాజీ సర్పంచులు జక్కుల రవిందర్ మల్లాడి రాజిరెడ్డి నల్ల సుధాకర్ గుర్రంపేట అధ్యక్షులు బిక్షపతి గొల్లపల్లి రవి ఐత రాజయ్య జన్ను కిరణ్ జన్ను కిషోర్ ముత్యాల కరుణాకర్ ముత్యాల జుగును మేడిపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా మిగిలిపోయిన ఇందిరమ్మ నమూనా ఇల్లు

ఆత్మకూరు: ప్రభాతవార్త ఫిబ్రవరి 3

ఆత్మకూరు మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ నందు నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇల్లు అధికారులు చూపిన నిరక్ష ్యంతో అర్థాంతరంగా నిలిచిపోయింది. లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు వెచ్చించి ప్రారంభించిన ఈ నమూనా ఇల్లు ఇప్పటికీ పూర్తి కాలేదు.ఇల్లు నిర్మాణం ప్రారంభించి నెలలు గడుస్తున్నా, పనులు మధ్యలోనే ఆగిపోవడంతో భవనం శిథిలావస్థకు చేరు కుంటున్నది. తలుపులు, ప్లాస్టరింగ్, విద్యుత్, నీటి వసతులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండానే పనులు నిలిచిపోయాయి. దీంతో ఇది నమూనా ఇల్లు నిరక్ష్యానికి నమూనాగా మారిందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే స్పందించి మిగిలిన పనులను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మున్సిపోల్స్ చే జార నివ్వ వద్దు

( పరకాల ప్రభాత వార్త )

పరకాల పురపాలక సంఘం ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఈనెల 11న జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలు వ్యూహాన్ని రూపొందించుకున్నట్లు సమాచారం. నామినేషన్ ల ఘట్టం, స్క్రూటీని తంతుతో బుజ్జగింపుల చర్యలు చేపట్టారు. బి. ఫామ్ లు పొందిన అభ్యర్థులు ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టడం గమనార్హం.పార్టీ అభ్యర్థులకు ధీటుగా కొందరు అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. పరకాల పురపాలక సంఘం పరిధిలో 22 కౌన్సిలర్ వార్డులు ఉన్నాయి. వీటిని దక్కించుకోవాలని బరిలో నిలిచిన అభ్యర్థులు శాయశక్తుల శ్రమిస్తున్నారు. అందుకుగానూ సామదాన దండోపాయాలు అమలుకు పూనుకుంటున్నారు. కాగా ప్రచారానికి కొద్దిరోజులు మాత్రమే గడువు ఉండడంతో సాధ్యమైనంత తక్కువ సమయంలోనే తమ పరిధిలోని ఓటర్లను ఆకట్టుకొని ప్రసన్నం చేసుకునే పాచికలు పారిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుత మున్సిపోల్స్ చేజార నివ్వద్దని సంకల్పంతో ప్రచారం లోలోన తీవ్రంగా నిర్వహిస్తున్నట్లు సమాచారం. అదే లక్ష ్యంగా ప్రధాన పార్టీలు హద్దుగా కదులుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ మున్సిపాలిటీ ఎన్నికల్లో రెండవ స్థానాన్ని దక్కించుకోకుండా అధికార కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే పురపాలక ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి వస్తుండడం విశేషం. ఈ హోరాహోరీ రసవత్తర ఎన్నికలలో విజయం ఎవరిదో? ఓటరు మహాశయుల తీర్పు ఎవరికో వేచి చూడాల్సిందే!

## రాష్ట్ర స్థాయికి కౌకొండ విద్యార్థి ఎంపిక

నడికుడ,ఫిబ్రవరి 03(ప్రభతవార్త):

గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో జిల్లా సోషల్ ఫోరమ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో తెలుగు మీడియం విభాగంలో నడికుడ మండలం కౌకొండ ఉన్నత పాఠశాలకు చెందిన జి.సాయి చరణ్ హనుమకొండ జిల్లా స్థాయిలోప్రథమ బహుమతి గెలుపొంది,ఈ నెల 7న హైదరాబాద్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం జరిగింది.గెలుపొందిన విద్యార్థి సాయి చరణ్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి. హెచ్. జ్ఞాన ప్రసూనాంబ,కౌకొండ గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ గోల్కొండ అరుణ, గైడ్ టీచర్ ఎం. సాంబరాజు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థి మరిన్ని విజయాల్ని సాధించి ఉన్నత స్థాయికి



ఎదగాలని ఆమె ఆకాంక్షి ంచారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ విద్యార్థి సాయి చరణ్ ని, విద్యార్థి అభ్యున్నతికి కృషి చేసిన ఉపాధ్యాయుల్నిఅభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ విద్యార్థిని అభినందించడమే గారాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థికి, పాఠశాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామన్నారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధే నా ధ్యేయం

పరకాల ఫిబ్రవరి 3 (ప్రభాత వార్త)

ప్రజా సంక్షేమం, అభివృద్ధియే నా ధ్యేయమని 14వ వార్డు అభ్యర్థి మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం వార్డు ఇంచార్జి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో 14వ వార్డులో ఇంటింటికి తిరిగి చేతిగుర్తుకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. ముఖ్యంగా వార్డు ప్రజల నుంచి వీరికి విశేష ఆధరణ లభించింది.గెలుపే లక్ష ్యంగా ప్రచారం నిర్వహిస్తూ తన సమీప అభ్యర్థులకంటే ఆమె ప్రచారంలో ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఈ సందర్భంగా 14వ వార్డు అభ్యర్థి మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లల్లో జరుగుతున్నదన్నారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆరు గ్యారంటీలను పకడ్బందిగా అమలవుతున్నాయని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహాలకు 200 యూనిట్లలోపు ఉచిత



విద్యుత్, రూ. 500 వంటగ్యాస్ సిలిండర్, రైతులకు రూ. 2లక్షల లోపు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు విరివిగా ఇవ్వడం జరుగుతున్నదన్నారు. రైతుభరోసా, రైతుభీమా, కళ్యాణ లక్ష్మీ ్మ, షాధిముభారక్ వంటి పథకాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రజా క్షేత్రంలో వచ్చిన ధాఖలాలు వెళ్లపై లెక్కపెట్టవచ్చని చెప్పారు. కాని సీఎం రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ.. రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని వివరించారు. అదే విధంగా స్థానిక శాసన సభ్యుడు పరకాల మున్సిపాలిటీఅభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్నారని స్పష్టం చేశారు

## 3వ వార్డు అభివృద్ధే.. అభిమతం

పరకాల ఫిబ్రవరి 3 (ప్రభాత వార్త)

పరకాల పట్టణంలోని 3వ వార్డు అభివృద్దే మా అభిమతం అని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పంచగిరి సృజన సుమంత్ పటేల్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా వార్డులో ప్రచారం చేస్తున్నారు. వార్డులోని పద్మశాలి వాడ, గడ్డం వాడ లో ముమ్మర ప్రచారం చేశారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో సృజన సుమంత్ పటేల్ ప్రచారాన్ని ఆదరిస్తున్నారు. ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ స్థానికరాలిగా ప్రజల సమస్యలను గుర్తించుకుని బాధ్యతగా పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. నమ్ముకున్న ప్రజలకు అందుబాటులో ఉండిసేవ చేస్తామన్నారు. వార్డు అభివృద్ధే మా అభిమతం అని అన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతున్నారు. కాలనీలోని తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో, ప్రజల ఆశీర్వాదం



కోరుకుంటూ మీ ముందుకు వచ్చానని తెలిపారు. మీరు ఆశీర్వదిస్తే 3వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ధీమా వ్యక్తం చేశారు.పరకాల మున్సిపాలిటీలో అభివృద్ధే లేదని ఎద్దేవా చేశారు. గత కేసీఆర్ పాలనలో కోట్ల రూపాయలనిధులను వెచ్చించి మున్సిపాలిటీలోని కాలనీలను అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. ఇం టింటికీ మంచి నీటిని అందించిన ఘన త కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పంచగిరి సుధాకర్, ఆలేటి మహేందర్, వార్డు ఇంచార్జి రవీందర్, నాయకులు విష్ణు, అనిల్, ఉమర్, అశోక్ పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి

జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

ధర్మసాగర్ ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త)

:పదో తరగతి విద్యార్థుల విద్యా ప్రగతి మరింత మెరుగ్గా ఉండేలా ఉన్నత ప్రమాణాలతో బోధన సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం ధర్మసాగర్ మండలం మల్లక్‌పల్లి,నారాయణగిరి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మల్లక్‌పల్లి పాఠశాలలో పదో తరగతి డిజిటల్ బోధన రికార్డులు పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్ లోపాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయురాలికి షోకాజ్ నోటీస్ ఇవ్వాలని డీఈవోను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా తనిఖీ చేశారు.నారాయణగిరి జడ్పీ పాఠశాలలో పదో తరగతి బాలికలు బాలుర విద్యా ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి రివిజన్‌పై దృష్టి సారించాలని వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈవో గిరిరాజ్ గౌడ్ ఎంఈవో డా. రాంధన్ తహసిల్దార్ సదానందం ఎంపీడీవో అనిల్ కుమార్ సర్పంచులు గిన్నారపు లత పుట్ట రేణుక తదితరులు పాల్గొన్నారు.



## జంగా.వీరాభిమాని అంత్యక్రియ యాత్రలో పాల్గొని పాడె మోసిన జంగా.రాఘవ రెడ్డి

**కాజీపేట్ ఫిబ్రవరి03(ప్రభాత వార్త)**

బట్టుపల్లి గ్రామానికి చెందినఉద్యమ కారుడుమారం.చంద్రన్నకుమారుడు, మారం.ప్రసాద్ అనారోగ్య కారణాలతో మృతి చెందడం గ్రామస్తులకు తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది.జంగా.వీరాభిమాని,విపరీతమైన ఆసక్తి చూపే వ్యక్తి,జంగా.యువసేన,అధ్యక్షులు,మారం.ప్రసాద్,మరణించారు.జంగా ఆధ్వర్యంలో తన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి అందరి హృదయాల్లో చెరగనిముద్రవేసుకున్నాడు.ఆయన మరణం అందరిలో విషాదాన్ని నింపింది. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా.రాఘవ రెడ్డి వీరాభిమాని మృతుడి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ,సానుభూతిని తెలియజేశారు.మారం ప్రసాద్ అంతిమ యాత్రలో జంగా రాఘవ రెడ్డి పాల్గొని పాడె మోసి చివరి వీడ్కోలు పలికారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ఇవ్వాలని ఆయకోరుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక,నాయకులు,జంగా అభిమానులు,ఉద్యమ కార్యకర్తలు,బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వ్యూహరచనలో విజయమెవరిదో

**(పరకాల ప్రభాత వార్త )**

మున్సిపల్ ఎన్నికలను ఎదుర్కొనబోతున్న ప్రధాన రాజకీయ పార్టీల ప్రత్యర్థుల వ్యూహాలను ఎప్పటికప్పుడు ప్రతి వ్యూహాలను పన్నుతున్నారు. వార్డుల్లో తమకు విశ్వాసపాత్రులుగా ఉన్న అనుచరులను నియమించి ప్రత్యర్థుల ఎత్తుగడలను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నారు. అందుకనుగుణంగా ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు డబ్బు వెదజల్లుతున్నారు. మున్సిపాల్టీలో లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిపై ఈ విధమైన ప్రయత్నాలు ఎక్కువగా సాగుతున్నాయి. ఇలా నేతలు రాత్రి వేళల్లో వ్యూహాలను అమలుపరుస్తూ పగటి వేళల్లో ప్రచారాలు చేపడుతున్నారు. పరకాల పట్టణంలో కాంగ్రెస్, బిఆర్ ఎస్, బీజేపీ పార్టీలతోపాటు సీపిఎం, బీజేపి అభ్యర్థులు ప్రచారాలు చేపట్టారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక స్థానాలను రాబట్టుకునే దిశగా పావులు కదుపుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం ఇటీవల బిఆర్ ఎస్ పార్టీకి ఆదరణ మరింత పెరిగింది. అదే సమయంలో కాంగ్రెస్ పట్ల కొంత విముఖత ఏర్పడింది. కాగా పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టిన తమకే పట్టం కట్టాలని ప్రస్తుత ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ ఎస్ హయాంలో పట్టణంలో మౌలిక వసతులు కల్పించామని, అందువల్ల తమకే ప్రజలు పట్టం కట్టాలని ప్రచారం చేస్తున్నారు. బీజేపీ నేతలు మాత్రం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ కి ఓటు వేయాలని కోరుతున్నారు. ఈ విధంగా మూడు పార్టీల ప్రచారం జోరందుకుంది. ఇటువంటి సమయంలో అటు ఇటుగా ఉన్న వార్డులలో ఎలాగైనా స్థానాలను కైవశం చేసుకునే దిశగా బిఆర్ ఎస్, కాంగ్రెస్‌లు వ్యూహ, ప్రతివ్యూహాలతో ముందుకెళ్తున్నాయి. ఈ వ్యూహంలో ఎవరిది పైచేయి అవుతుందో వేచి చూడాలి.

## త్రికుంటేశ్వరాలయంలో శివరాత్రి ఏర్పాట్లు పరిశీలన ముల్కనూర్ ఎస్సై రాజు

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 03 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ముత్తారం గ్రామంలోని శ్రీ త్రికుటేశ్వరాలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను ఎస్సై రాజు మంగళవారం పరిశీలించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు, భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలపై ఎస్సై సమీక్షి ంచారు. మూడు రోజుల పాటు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ట త్రికుటేశ్వరాలయ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి ఎస్సై రాజుకు వివరించారు. పోలీస్ శాఖతో పాటు టీం సభ్యుల సమన్వయంతో భక్తుల సౌకర్యాలు పూర్తి చేస్తామని తెలిపారు. భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు ఆలయ పరిసరాల్లో బారికేడ్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో తగినంత లైటింగ్ ఉండేలా చూడాలని ఎస్సై సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊరడి జైపాల్ రెడ్డి, మామిడాల చంద్రశేఖర్, కాశిరెడ్డి నరేందర్ రెడ్డి, వద్దేపల్లి చక్రపాణి, దేవరాజు సురేష్, నరేష్, వనపర్తి శ్రీనివాస్, హింగే తిరుపతి, మామిడాల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ వసతిగృహాల సమస్యలను పరిష్కరించాలి

**ఫిబ్రవరి 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హన్మకొండ పట్టణంలోని ఏకశిలా పార్కు వద్ద గల జాన్నిరెడ్డి భవనంలో జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. వెంకటరెడ్డి, ఏ. సాంబ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాలలో మరియు గురుకులాలలో ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనలపై ఒక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. సంక్షేమ హాస్టల్లో గురుకులాల్లో ఆహారం పదార్థాల్లో నాణ్యత లేకుండా కాలం చెల్లినవి వాడటం వల్ల నిత్యం సంఘటనలు జరుగుతున్నాయి, తక్షణమే వీటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరుగుతున్నప్పటికీ అధికారులు నామమాత్రపు స్పందిస్తూ నిరక్ష ్యం చేస్తున్నారు. విద్యా సంవత్సరం ముగింపు దశకు వస్తున్న సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు స్వాగతం పలికిన సమస్యలను నేటికీ అలానే కొనసాగుతున్నాయి. వార్షిక పరీక్షల సమయం దగ్గరవుతున్న కొద్దీ ఈ సమస్యల వలయంలోనే విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. పేద విద్యార్థుల కోసం గొప్పలు చెప్పుకుంటూ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్న పాలకులు అవి విద్యార్థులకు అందుతున్నాయో లేదో పట్టించుకోని పాపాన పోలేదు. విద్యాశాఖ మంత్రి లేనందున పర్యవేక్షణ లోపం కూడా స్పష్టంగా కనబడుతుంది. ఇదే సందర్భంగా విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి స్పష్టం అవుతుంది. గత ప్రభుత్వంలో నేటి ప్రభుత్వం లో వసతి గృహాల భోజనం విద్యార్థులకు విషం గా మారుతున్నప్పటికీ కంటితుడుపు చర్యలు తప్ప అధికారుల పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదు. కఠినమైన చర్యలు తీసుకోకపోవడం వలనా, నామమాత్రం పర్యవేక్షణ కారణంగా గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం అవుతున్నాయి. అద్దె భవనాలలో సరిపడ గదులు లేక మంచినీరు, మరుగుదొడ్ల సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ ఏమి పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. తక్షణమే వసతి గృహాల సమస్యలను పరిష్కరించు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని, లేని పక్షంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. పవన్, ఏ. సతీష్, ఆర్. రంజిత్, సహాయ కార్యదర్శులు కే. గణేష్, జే. గణేష్ రాష్ట్ర నాయకులు అర్జున్, వంశీ, రాజు, విజయ్, వినోస్, రవి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ శాసనసభ్యులు,అరూరి.రమేష్ ని కలిసిన ముఖ్య నాయకులు

**కాజీపేట్ ఫిబ్రవరి03(ప్రభాత వార్త)**



వర్ధన్నపేట నియోజకవర్గ గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ కార్పొరేటర్ అవాల.రాధికా రెడ్డి,పోలేపల్లి.రామ్మూర్తి,నర్సింగం,దేవేందర్, సారయ్య, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి.రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన శీలం రాజార్షి

**హసన్ పర్తి, జనవరి 3, ప్రభాతవార్త**



.హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన 69వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-19 బాక్సింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించిన శీలం రాజార్షి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మంగళవారం అభినందించాడు .ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో జరగనున్న జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ నరేంద్ర దేవ్ తెలిపాడు.ఈ సందర్భంగా నేడు హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.. శీలం రాజార్షి మర్యాదపూర్వకంగా కలిశాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు శీలం రాజార్షికి మెడల్ అందజేసి అభినందనలు తెలియజేస్తూ, జాతీయస్థాయిలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రానికి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. అలాగే ఈ విజయానికి తోడ్పడిన కోచ్ శీలం నరేంద్ర దేవ్ ని ప్రత్యేకంగా అభినందించాడు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో హసన్ పర్తి బాక్సింగ్ క్యాంప్ నిర్వాహకులు పార్థసారథి ఉన్నాడు.

## చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా మారాలి

**మడికొండ ఇన్స్పెక్టర్, పుల్యాల.కిషన్**



**కాజీపేట్ ఫిబ్రవరి03(ప్రభాత వార్త)**

హనుమకొండ జిల్లా ఎస్పీ,సున్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్, ఆదేశాల మేరకు మడికొండ పోలీస్ స్టేషన్,ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్ ఆధ్వర్యంలో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. నేరాలకు దూరంగా ఉండి, సమాజంలో శాంతియుత జీవనం గడపాలని, చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా మారాలని ఈ సందర్భంగా సూచనలు చేశారు. నేర జీవితం భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబం సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. చట్టబద్ధమైన మార్గంలో జీవనం సాగిస్తూ మార్పు కోసం ముందుకు రావాలని మడికొండ పోలీస్ స్టేషన్‌లోని ఇన్స్పెక్టర్, పుల్యాల.కిషన్ ఈ కౌన్సిలింగ్ ద్వారా స్పష్టమైన సందేశం ఇచ్చారు.

## నానా యూరియాతో సాగుచేస్తే అధిక దిగుబడులు




**దుగ్గొండి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

రైతులు నానా యూరియాతో సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి గాజుల శ్యామ్ అన్నారు. మండల కేంద్రం రైతు వేదికలో రైతు నేస్తం, నానో ఎరువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో డీఏపీ తక్కువ మోతాదులో వాడితే అధిక దిగుబడులు వస్తాయన్నారు. రైతులు తక్కువ పెట్టుబడి పెట్టి అధిక దిగుబడులు సాధించాలన్నారు. నానో యూరియా డీఏపీ వల్ల లాభాలు అధికంగా, ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణపై వ్యవహరించారు. నానో ఎరువుల వినియోగం వల్ల మట్టిలో పోషకసమతుల్యత మెరుగు పడుతుందన్నారు. రైతులు ఆర్థికంగా లాభ పడుతారన్నారు. రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. ప్రతి యూరియాను తగ్గించి పంటలపై నానో యూరియాను స్ప్రే విధానంలో ఎక్కువగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఏఎఫ్, ఏఎఫ్ పీవో వరంగల్ జిల్లా మేనేజర్ విశాల్‌షిండే, విస్తరణ అధికారులు రాజేష్, హనుమంతు, వేతన కార్యదర్శి బిక్షపతి, రైతులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణి



**దుగ్గొండి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

మండలంలోని మైసంపల్లి గ్రామంలో ఇటీవలే అనారోగ్య సమస్యలతో మృతి చెందిన గంగారపు సమ్మక్క కుటుంబానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లంపెల్లి ఆనందం, మాజీ సొసైటీ డైరెక్టర్ జెరిపోతుల శేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇటుకలా మల్లారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈర మొగిలి, కొంకటి అజిత్, గంగారపు సారయ్య, ఇటుకలా వేణు, దూడల అఖిల్, గంగారపు ఆనందం, జేజేరావు,ఈద సుదర్శన్, భాస్కర్ ఐలయ్య తదితరులు ఫాల్గొన్నారు.

## విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయాలి




**నెక్కొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

విద్యార్థులో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి లావణ్య అన్నారు. మంగళవారం సీఎం కప్ ప్రోగ్రాంలో భాగంగా నెక్కొండ మండలంలోని విద్యోదయ హైస్కూల్లో క్రీడలు నిర్వహించారు.పాఠశాల స్థాయిలోని వివిధ క్రీడాంశాల్లో మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి లావణ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులలో ఉన్న క్రీడ నైపుణ్యాలను వెలికి తీయడం కోసం గౌరవ ముఖ్యమంత్రి ఏర్పాటుచేసిన సీఎం కప్పు క్రిడోత్స వాల్లో భాగంగా కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను మండల స్థాయిలో క్రీడలు నిర్వహించి వారిని జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల ద్వారా పిల్లలలో మానసిక ఉత్సాహాన్ని పెంపొందించడం కోసం ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాదికారి రవి కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్, ఎమ్మార్వో రాజకుమార్, అన్ని పాఠశాల పిఈటిలు, విద్యోదయ హై స్కూల్ కరస్పాండెంట్ చల్లా నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణి



**నెక్కొండ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**

నెక్కొండ మండల కేంద్రంలోని నందమూరి నగర్ కాలనీ చెందిన ఆకులపల్లి. రజిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి దశదినకర్మకు నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ ఆమె కుటుంబ సభ్యులకు ఆకులపల్లి నరేష్, ఆకులపల్లి కనకమ్మకు బియ్యం అందించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు బి ఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఈదునూరి. వెంకన్న, కందిక. శ్రీనివాసు, కొంగర. సూర్యరావు, ఈదు నూరి. దిలీప్, ఈదునూరి. బిక్షపతి, కొంగర. రవి, ఈదునూరి. కృష్ణ, మాసాని. సుదర్శన్, మహమ్మద్. పాషా, మనుబోతుల. కుమార్, స్థానిక నివాసులు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల జాబిత విడుదల చేసిన పెద్ది

**నర్సంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త**



నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేయు 30 మంది కౌన్సిలర్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిబిఆర్ఎస్ పార్టీ నాయకత్వం సుదీర్ఘంగా ఆలోచించి అన్ని సామాజిక వర్గాలతో కూడిన బలమైన కౌన్సిలర్ అభ్యర్థులను ఎంపిక చేశారు.ఈ ఎన్నికలలో తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ అభ్యర్థుల ఎంపికకు సహకరించిన పార్టీ నాయకులకు,పార్టీ శ్రేణులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆశావాహులకు భవిష్యత్తులో పార్టీ అండగా ఉంటుందన్నారు.ఇదే స్ఫూర్తితో సమన్వయంతో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కారు గుర్తు విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను1 వ వార్డు కడారీ కవిత కుమారస్వామి,2 వ వార్డు గోలి అనిత శ్రీనివాస్ రెడ్డి,3 వ వార్డు మండల కుమారస్వామి,4వ వార్డు బీరం నాగిరెడ్డి,5 వ వార్డు బొడుగు సంధ్యారాణి, శ్రీనివాస్6వ వార్డు వేణుముద్దల శ్రీధర్ రెడ్డి,7 వ వార్డు మోతే తిరుపతిరెడ్డి,8 వ వార్డు పెండెం కళ్యాణి వెంకటేశ్వర్లు,9 వ వార్డు రాయుడి కీర్తి దుష్యంత్ రెడ్డి,10 వ వార్డు నాగిశెట్టి పద్మ ప్రసాద్,11 వ వార్డు పెండ్యాల జ్యోతి ప్రభాకర్,12 వ వార్డు ఇస్లావత్ రజిత రాజన్న నాయక్,13 వ వార్డు అంగోత్ సుధాకర్ లాల్,14 వ వార్డు బుస శిరీష రాజు,15వ వార్డు మీరాల ఐలయ్య యాదవ్,16 వ వార్డు బానోతు నవీన్ నాయక్,17 వ వార్డు నల్లా మనోహర్ రెడ్డి,18 వ వార్డు దొమ్మటి రమ్య సంతోష్ గౌడ్.19 వ వార్డు గాలి శ్రీనివాస్ యాదవ్,20 వ వార్డు వాసం కరుణ సాంబయ్య, 21 వ వార్డు శివరాత్రి స్వామి,22 వ వార్డు మాదాసి ప్రవీణ్.23 వ వార్డు మంద రిషిత ప్రసాద్,24 వ వార్డు పెండెం శివానంద్,25 వ వార్డు నాడెం సునీత శాంతి కుమార్,26 వ వార్డు మండల శ్రీదేవి శ్రీనివాస్,27 వ వార్డు గిరగాని హైమావతి సాంబయ్య గౌడ్,28 వ వార్డు చింతల రేఖా టార్జాన్,29 నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్,30 వ వార్డు బండి ప్రవీణ్ కుమార్‌లను అభ్యర్థులుగా నిర్ణయించి తుది జాబితాను విడుదల చేసినట్లు వారు పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో 36 మంది అభ్యర్థులు

**చండూరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పార్టీల తరుపున పోటీ చేయనున్న అభ్యర్థులు ఖరారయ్యారు.ఈ మేరకు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులకు డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు మంగళవారం అభ్యర్థులకు చండూరులో బి ఫారంలను అందజేశారు.కాంగ్రెస్,సిపిఐ పొత్తులో భాగంగా సిపిఐ పార్టీకి 4వ వార్డు కేటాయించారు.సిపిఐ అభ్యర్థికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం బి ఫారం అందజేశారు.6వ వార్డులో కోమిటి సత్యనారాయణ బిఆర్ ఎస్ నుండి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా,బిజెపి బి ఫామ్ ఇవ్వటంతో 6వ వార్డులో బిఆర్ఎస్‌కు అభ్యర్థి లేకుండా పోయారు.నామినేషన్ దాఖలులో 83 మంది నామినేషన్ లు సమర్పించగా అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 44 మంది నామినేషన్ వేశారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో 36 మంది అభ్యర్థులు

**చండూరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పార్టీల తరుపున పోటీ చేయనున్న అభ్యర్థులు ఖరారయ్యారు.ఈ మేరకు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులకు డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్‌పార్టీ అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు మంగళవారం అభ్యర్థులకు చండూరులో బి ఫారంలను అందజేశారు.కాంగ్రెస్,సిపిఐ పొత్తులో భాగంగా సిపిఐ పార్టీకి 4వ వార్డు కేటాయించారు.సిపిఐ అభ్యర్థికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం బి ఫారం అందజేశారు.6వ వార్డులో కోమిటి సత్యనారాయణ బిఆర్ ఎస్ నుండి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా,బిజెపి బి ఫామ్ ఇవ్వటంతో 6వ వార్డులో బిఆర్ఎస్‌కు అభ్యర్థి లేకుండా పోయారు.నామినేషన్ దాఖలులో 83 మంది నామినేషన్ లు సమర్పించగా అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 44 మంది నామినేషన్ వేశారు. వార్డుల వారిగా అభ్యర్థుల వివరాలు:

1 వ వార్డు.కల్లేట్ల చంద్రకళ మారయ్య.(కాంగ్రెస్),తెలుకుంట్ల రాజకుమారి (బిఆర్ఎస్ ),దోటి చాందిని కిరణ్ (బిజేపి),గంట సత్తమ్మ (స్వతంత్ర),వడ్డేపల్లి సుస్మిత భాస్కర్ (స్వతంత్ర),2వ వార్డు భూషిపాక వాసు(కాంగ్రెస్),అన్నెపర్తి శేఖర్ (బిఆర్ఎస్ ),అన్నెపర్తి యాదయ్య(బిజెపి),అన్నెపూరి పద్మ (బిఎస్‌పి),ఇరిగి మల్లేష్ (స్వతంత్ర),3వ వార్డు.దోటి సుజాత వెంకటేష్ యాదవ్(కాంగ్రెస్),సామ సుజాత యాదవరెడ్డి(బిఆర్ఎస్),చేరుపల్లి కావ్య కృష్ణ (బిజేపి)పగిడిమర్రి యాదమ్మ యాదయ్య( స్వతంత్ర),4వ వార్డు జెల్ల ధనమ్మ శ్రీనివాస్ యాదవ్(సిపిఐ),.ఇరిగి వెంకటమ్మ రామన్న(బిఆర్ఎస్ ),తడకమల్ల అశ్వినిశ్రీధర్(బిజెపి),నల్లగంటి శ్రీవాని మల్లేష్ (బిఎస్‌పి),5వ వార్డు కాట్రోతు సుగుణ కళ్యాణ చక్రవర్తి(కాంగ్రెస్),కొన్‌రెడ్డి మధు (బిఆర్ఎస్ ),బిజిలి యాదయ్య(బిజెపి),6వ వార్డు.కోడి శ్రీనివాసులు(కాంగ్రెస్),కోమిటి సత్యనారాయణ(బిజెపి),7వ వార్డు కోడి సుష్మ వెంకన్న(కాంగ్రెస్),తాడిశెట్టి నందిని సంతోష్(బిఆర్ఎస్),రావిరాల చందన శ్రీ(బిజెపి),8వ వార్డు.బూతరాజు దశరథ (కాంగ్రెస్),గండూరి జనార్దన్ (బిఆర్ఎస్),బోడ ఆంజనేయులు(బిజెపి ),బుషిపాక రాజేష్(డిఎస్‌పి),9వ వార్డు.కలిమికొండ పారిజాత జనార్దన్(కాంగ్రెస్),గుంటి పద్మ వెంకటేశం(బిఆర్ఎస్),గంజి దుర్గ వెంకటేశం(బిజెపి),10వ వార్డు కటకం రమేష్.(కాంగ్రెస్),కొత్తపాటి సతీష్(బిఆర్ఎస్),బూతరాజు శ్రీహరి (బిజెపి) .

## చండూరు బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు



**చండూరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:**

ద్దచండూరు మున్సిపాలిటీ వార్డులవారిగా బిజెపి అభ్యర్థుల వివరాలు:

1వ వార్డు దోటి చాందిని కిరణ్,2వ వార్డు అన్నెపర్తి యాదగిరి,3వ వార్డు చెరిపల్లి కావ్య కృష్ణ,4 వ వార్డు తడకమల్ల అశ్విని శ్రీధర్,5వ వార్డు బిజిలి యాదయ్య,6వ వార్డు కోమటి సత్యనారాయణ,7వ వార్డు రావిరాల చందన శ్రీను,8వ వార్డు బోడ ఆంజనేయులు,9వ వార్డు గంజి దుర్గ వెంకటేశం,10వ వార్డుభూతరాజు శ్రీహరి.

## బిఆర్ఎస్ బీఫాములను అందజేసిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



**చండూరు,ఫిబ్రవరి3,ప్రభాతవార్త:**

బిఆర్ఎస్‌పార్టీ చండూర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ బీఫాములను మాజీ ఎమ్మెల్యే కూ సుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మంగళవారం అందజేశారు.1వార్డు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్2వ వార్డు అన్నెపర్తి శేఖర్ 3వ వార్డు సామ సుజాత యాదవరెడ్డి,4వవార్డు ఇరి గి వెంకటమ్మ రామన్న,5వ వార్డు కొండ్రెడ్డి మధు,7. తాడిశెట్టి నందిని సంతోష్,8. గండూరి జనార్ధన్,9వ వార్డు గుంటి పద్మ వెంకటేశం,10వవార్డు కొత్తపాటి సతీష్‌లకు బిఫాంలను అందజేశారు.చండూరు మున్సిపాలిటీలో పది వార్డులకు 9 మందికి బీఫాములను ఇచ్చారు.ఆరో వార్డు అభ్యర్థిని నిలపలేకపోయారు.